


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 14 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 116 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆరు నెలల పాలన అధ్వాన్నం

కాంగ్రెస్ పాలనపై రఘునందన్ ఫైర్



## ఉద్యోగాల కోసం కొట్లాడి..
# వాయిదా వేయమంటారా

**ఇదంతా కొన్ని రాజకీయ పార్టీలు ఆడిస్తున్న డ్రామా**
**ఇకనుంచి ఏటా జాబ్ క్యాలెంటర్ ప్రకటిస్తాం**
**ఇంజనీరింగ్ కాలేజీలు నైపుణ్యాలపై దృష్టి సారించాలి**
**ఈయేటి నుంచే రెగ్యులర్‌గా ఫీజు రియంబర్స్‌మెంట్**
**త్వరలోనే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేయబోతున్నాం**
**గత పాలకుల కృషితో ఐటి,ఫార్మా రంగంలో నంబర్‌వన్ స్థానం**
**జెఎన్‌టియూలో క్వాలిటీ ఇంజనీరింగ్ సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**
పదేళ్లు ఉద్యోగాల కోసం కొట్లాడిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే.. రాజకీయ శక్తులు, కొన్ని కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు ఇప్పుడు పరీక్షల వాయిదా కోసం రెచ్చగొడుతున్నాయని సిఎం రేవంత్ రెడ్డి ఘాటు విమర్శలు చేశారు. ఈ క్రమంలో కొందరు ఆమరణ దీక్షలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పరీక్షలు వాయిదా వేస్తే విద్యార్థులకే తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. గ్రూప్ వన్‌లో వన ఈస్ట్ వంద చేయాలన్న డిమాండ్‌ను అంగీకరించడానికి అబ్యంతరం లేదని, కానీ ఈ ప్రక్రియ చేపట్టగానే కోర్టు నోటిఫికేషనే కొట్టేస్తుందని అన్నారు. ఇది నిరుద్యోగ యువత గుర్తించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే జాబ్ క్యాలెండర్‌ను తీసుకుని రాబోతున్నా మని రేవంత్‌రెడ్డి అన్నారు. యూపీఎస్సీ తరహాలో ప్రతీ ఏటా క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ విద్యపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ విద్యపై విద్యాసంస్థల యాజమాన్యాలతో ఇంటరాక్షన్ ఏర్పాటు చేశారు. పుస్తకాల్లో చదువులకు, బయట మార్కెట్ లో సమాజానికి ఏమాత్రం

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న
# వలసలు

**శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ చేరిక**
**కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్ రెడ్డి**
**ఎమ్మెల్యేతో పాటు పలువురు కార్పోరేటర్ల చేరిక**



**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా కాంగ్రెస్ బాట పడుతున్నారు. తెలంగాణలో ఎన్నికల ముగిసిన నాటి నుంచి మొదలైన చేరికలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. గ్రేటర్ ఎమ్మెల్యేలు గులాబీ పార్టీకి గుడ్‌బై చెప్పేసి హస్తం పార్టీలో చేరుతున్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనుకు
# కృషి చేయాలి

**పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచాలి**
**సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం**
**స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**
డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చున్నారు.



## ఇక ఆ ఇద్దరినీ ప్రజలు
# ఆదరించడం కష్టమే

**మరో ఐదేళ్ల తరవాత పరిస్థితి**
**ఇప్పుటే చెప్పలేం**
**ఏ కూటమిలోనూ లేకపోవడంతో**
**రాజకీయంగా దెబ్బ**





**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**
రెంటికి చెడ్డ రేవడి అంటారు...అంటే ఎటూ కాకుండా పోవడం అన్న సామెత. ఇప్పుడు తెలుగు రాష్ట్రాలను ఒకప్పుడు నిరంకుశంగా ఏలిన జగన్, కెసిఆర్‌ల పరిస్థితి ఇలాగే ఉంది. అటు అధికారం లేక, ఇటు విపక్షంగా రాణించలేక, మిగా విపక్షాలతో కలవలేక విసిరివేయబడ్డారు. ఎందుకు కొరగాకుండా పోయారు. ఇప్పుడున్న వీరి చరిత్ర చూస్తే మరోమారు వీరికి ప్రజలు అధికారం కట్టబెడతారన్న నమ్మకం మాత్రం లేదు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుని నానా హడావిడి చేసిన కెసిఆర్ ఇప్పుడు ఒంటరి అయ్యాడనే చెప్పాలి. విపక్ష పార్టీలు కూడా కెసిఆర్‌తో కలవాలని కానీ లేదా కలుపుకోవాలని కూడా కోరుకోవడం లేదు. ఈ కోవలోజగన్ కూడా ఉన్నారు. బిఆర్ఎస్ ఏర్పాటు తరవాత అడపాదడపా మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో మాత్రం కెసిఆర్ కొంత హడావిడి చేశారు. కెసిఆర్ గతంలో కలసి చర్చించిన విపక్ష నేతలంతా ఇప్పుడు కెసిఆర్ వైపు చూడడం లేదు. వారంతా కాంగ్రెస్‌కు దగ్గరగా కూటమిలో ఉన్నారు. అలా కొందరు అధికార బిజెపికి దగ్గరగా కూడా వున్నారు. ఇలా అంతా కెసిఆర్÷–ను, జగన్‌లను దూరం పెట్టారు. నితీశ్ కుమార్ వ్యూహాత్మకంగా బిజెపికి దగ్గరయి ఎన్‌డిఎలో భాగస్వామి అయ్యారు. జగన్, కెసిఆర్‌లను బిజెపి కోవర్టులుగా మిగతా పార్టీల నేతలు భావిస్తున్నారు. అందుకే బిజెపికి వ్యతిరేక కూటమిలో వీరికి స్థానం దక్కలేదు. ఈ క్రమంలో జాతీయ పార్టీని

## రద్దీకి అనుగుణంగా
# బస్సుల సంఖ్య

**ప్రతి జిల్లాకు ఇక ఎసి బస్సు సర్వీసులు**
**నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం**



## సోనియాతో ఝార్ఖండ్ సిఎం హేమంత్ దంపతుల భేటీ

**మర్యాద పూర్వకంగా కలిసనట్లు సోరేన్ వెల్లడి**



# నగరంలో మరో భారీ మోసం

**ఉద్యోగాల పేరుతో వసూళ్లు**
**బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ**



# ఉద్యోగాల కోసం కొట్లాడి.. వాయిదా వేయమంటారా

పొంతన లేకుండా ప్రస్తుతం అకాడమిక్ సిలబస్‌లు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఏటా లక్షల మంది ఇంజనీరింగ్ స్టూడెంట్లు పట్టాలు తీసుకుంటున్నారే తప్ప.. వారిలో పనితనం ఉండట్లేదని ఆయన అన్నారు. అంటే ఏటా లక్షమంది నిరుద్యోగులు వస్తున్నారని అన్నారు. ప్రపంచ దేశాల విద్యార్థులతో పోటీ పడే విధంగా టెక్నికల్ కోర్సులు సిలబస్ మారాలని రేవంత్ రెడ్డి కోరారు. ప్రభుత్వానికి భేషజాలు లేవు,నిరుద్యోగులకు మేలు జరిగేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. నోటిఫికేషన్ల ప్రకారమే ప్రభుత్వం పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. విద్యాసంస్థలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారకూడదు అనేదే మా ప్రభుత్వ విధానమని వివరించారు. ప్రపంచంలో అద్భుతాలు సృష్టించేది ఇంజనీర్లు మాత్రమేనని... సివిల్, మెకానికల్ ఇంజనీరింగ్ కోర్సులను ప్రస్తుతం కాలేజీలు నిర్లక్ష్యం చేస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సంక్షేమమే ఫస్ట్ ప్రియారిటీగా ఉందని ఆ తర్వాతే అభివృద్ధి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఏఐ సమ్మిట్ హైదరాబాద్ - 2024 లోగోను విడుదల చేశారు.ఇంజనీరింగ్ కాలేజీలు అంటే నిరుద్యోగులను ఉత్పత్తి చేసే ఫాక్టరీలుగా ఉండకూడదని సిఎం సూచించారు. గత ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించలేదని.. ఈ అకాడమిక్ ఈయర్ నుంచి బకాయిలు లేకుండా ఫీజు రీయింబర్స్ చెల్లిస్తామన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకొచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వమని రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో నాడు ఐడిపిఎల్‌ను ఇందిరా గాంధీ పెట్టడం వల్లే నేడు ఫార్మారంగం అభివృద్ధి చెందిందన్నారు. ఆ తరవాత హైదరాబాద్‌లో ఫార్మా రంగం బాగా అభివృద్ధి చెంది, కోవిడ్ వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగామని అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశానికి అత్యంత అవసరమైంది సివిల్ ఇంజినీరింగ్. కొన్ని కళాశాలల్లో సివిల్ ఇంజినీరింగ్‌ను లేకుండా చేసే విధంగా ప్రణాళికలు చేస్తున్నారు. కళాశాలల్లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ కోర్సులను కచ్చితంగా నడపాలి. ఈ కోర్సులు లేకపోతే దేశం ప్రమాదాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. గత సీఎంలు తీసుకున్న విధానాల వల్ల మనం ఐటీ, ఫార్మా రంగాల్లో ముందున్నాం. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్సులు ఉండాలి. ఫార్మా, ఐటీ తర్వాత ఏఐ ప్రపంచాన్ని నడిపించబోతోంది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఏఐకి సంబంధించిన కోర్సు ప్రవేశపెట్టాలి. ప్రభుత్వం కూడా అందుకు ప్రోత్సహిస్తుంది. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అటానమస్ హోదా ఇస్తాం. ప్రపంచంతోనే పోటీ పడే విధంగా మనం తయారు కావాలి. మా ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. అందుకోసం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది' అని సీఎం వివరించారు. 2030 నాటికల్లో ఐటీ రంగంలో కర్ణాటకని అధిగమిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. 200 ఎకరాల్లో ఏఐ సిటీని నిర్మిస్తున్నామని ఆయన అన్నారు. మంచి సలహాలు ఇస్తే అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శ్రీధర్ బాబు విద్యావేత్తలను కోరారు. రాబోయే రోజుల్లో సాఫ్ట్ వేర్ రంగంలో మనమే ముందుంటామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. జేఎన్‌టీయూ వీసీ బుర్రా వెంకటేశం, ఇంజినీరింగ్ కాలేజీల ప్రతినిధులు సమావేశానికి హాజరయ్యారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి




కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో స్జబెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు? నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో? అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది? మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు అని రేవంత్ పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న వలసలు

ఇప్పటికే దాదాపు ఆరుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరగా.. ఆ సంఖ్య మరింత పెరుగుతోంది. శుక్రవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. శనివారం మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీ హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు ఇంతటితో ఆగనట్లు కనిపిస్తోంది. మరికొంత మంది కూడా బీఆర్ఎస్‌ను వీడిన వారి బాటలోనే నడుస్తున్నట్లు తెలుస్తోంది. శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అరికపూడి గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో గాంధీ చేరారు. ఉదయం 10 గంటలకు జూబ్లిహిల్స్‌లోని సీఎం నివాసంలో ఎమ్మెల్యే... కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అరికపూడి గాంధీతో పాటు పలువురు కార్పోరేటర్లు, నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఆదివారంఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. అరికెపూడి గాంధీ కాంగ్రెస్‌లో చేరగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు అనుచరులు కాంగ్రెస్‌లో చేరారు. దీంతో హస్తం పార్టీలో చేరిన భారాస ఎమ్మెల్యేల సంఖ్య 9కి చేరింది. ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఖైరతాబాద్ శాసనసభ్యుడు దానం నాగేందర్, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ కాంగ్రెస్‌లో చేరారు. అరికెపూడి గాంధీతో పాటు పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి, హైదర్‌నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్.. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత వలసలతో హస్తం పార్టీ దూకుడు పెంచింది. ఓ వైపు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీల చేరికలతో శాసనసభ, మండలిలో తన బలాన్ని పెంచుకుంటున్న కాంగ్రెస్ అటు జీహెచ్ఎంసీ కౌన్సిల్ లోనూ కార్పొరేటర్లను చేర్చుకుని నగరంపై పట్టు సాధించాలని చూస్తోంది. ఈ క్రమంలోనే పలువురు కార్పొరేటర్లను కాంగ్రెస్ లో చేర్చుకుంటుంది. దీంతో జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో బీఆర్ఎస్ కార్పొటర్ల సంఖ్య 56 నుంచి 41 కి చేరింది. జీహెచ్ఎంసీ కౌన్సిల్ లో ప్రస్తుతం కాంగ్రెస్ కార్పొరేటర్లు సంఖ్య 3 నుంచి 25 కు చేరింది. బీజేపీ కార్పొరేటర్ల సంఖ్య 39కి చేరింది.

## ఇక ఆ ఇద్దరినీ ప్రజలు ఆదరించడం కష్టమే

ఏర్పాటు చేసి జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలనుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం పోవడంతో పాటు, ఉన్న నేతలంతా జారుకోవడంతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలకు కూడా పరిమితం కాక తప్పడం లేదు. తన నాయకత్వం కోసం దేశమంతా ఎదురుచూస్తోందని తెలంగాణ ప్రజలను నమ్మించే ప్రయత్నాల ను గతంలో ముమ్మరం చేశారు. రైతులు, రైతు నాయకుల పేరిట ఆ మధ్య ఉత్తరాదికి చెందిన కొంతమందిని సొంత ఖర్చులతో రప్పించుకొని అతిథి మర్యాదలు చేసి వారంతా తన నాయకత్వాన్ని కోరుకుంటున్నారని ప్రకటించారు. కాలం చెల్లిన కొందరు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఇప్పుడిదంతా చూస్తుంటే కెసిఆర్ భావి ప్రధాని కాబోతున్నారన్న హడావిడి చేశారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శంకర్ సిన్హ్ వాఘేలా లాంటి వారు కూడా తెలంగాణకు వచ్చి వెళ్లారు. కర్ణాటకలో కుమారస్వామికి బలం లేదని మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తేల్చేశారు. రెండు దశాబ్దాల క్రితం గుజరాత్ ముఖ్యమంత్రిగా కొద్దికాలం పనిచేసిన శంకర్ సిన్హ్ వాఘేలాను ఆ రాష్ట్ర ప్రజలే మరచిపోయి ఉంటారు. ఇలాంటి వారందరినీ పోగేసి జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనుకుంటున్న కేసీఆర్‌ను చూసి బిఆర్ఎస్ నేతలు కెసిఆర్‌ను భావి ప్రధాని అంటూ పొగిడారు. కేసీఆర్ నాయకత్వాన్ని అంగీకరించి ,ఆయన నాయకత్వంలో ప్రతిపక్షాలను ఏకం చేయడానికి జరిగిన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. తాను జాతీయ రాజకీయాల్లోకి వెళుతున్నానని, త్వరలోనే కేంద్రంలో మన ప్రభుత్వం ఏర్పడుతుందని పలుబహిరంగ సభలో కేసీఆర్ చెప్పుకొచ్చారు. కెసిఆర్ దేశానికి ప్రధానమంత్రి ఎందుకు కాకూడదని బిఆర్ఎస్ నేతలు గట్టిగా నమ్మారు. భావి ప్రధాని అంటూ డబ్బాలు కొట్టారు. మునుగోడు ఉప ఎన్నికతో అప్పటికి కమ్యూనిస్టులు దగ్గరయ్యారు. అయితే వారిదీ కంచం,మంచం పొత్తు లాంటిదే. కెసిఆర్ రంగు తెలియడంతో వారు కూడా జారుకున్నారు. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమంటే.. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలో కూడా కమ్యూనిస్టులు పూర్తిగా బలహీనపడ్డారు. బెంగాల్లో కూడా ఎక్కడా పెద్దగా ప్రభావం లేదు. ఒకప్పుడు కమ్యూనిస్టులకు పెట్టని కోటగా ఉన్న పశ్చిమబెంగాల్లో ఇప్పుడు ఆ పార్టీ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ తొమ్మిదేళ్లలో కేసీఆర్‌కు ఎంతో మంది ఆప్తులను, ఉద్యమనేతలను దూరం పెట్టారు. ఇదే క్రమంలో ఇప్పటివరకు తాను దూరం పెట్టిన కమ్యూనిస్టులను మునుగోడు కోసం అక్కున చేర్చుకున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీతో పోల్చితే ప్రతిపక్షాలన్నీ ఆర్థికంగా బలహీనంగా ఉన్నాయి.ఉచిత విద్యుత్, ఉచిత మంచినీరు వంటి నినాదాలతో దేశ ప్రజలు అందరినీ తన వైపు తిప్పుకో గలనని కేసీఆర్ నమ్మారు. అందుకే అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న నినాదం లేవనెత్తారు. దేశవ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని తాను చేసిన ప్రకటనకు విశేష స్పందన వచ్చిందని ప్రచారం చేయించుకున్నారు. మొత్తంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్ కూటమిని బలోపేతం చేయడంలో అన్ని పార్టీలు కలిసి పోయాయి. కొందరు బిజెపితోనే ఉండిపోయారు. ఈ రెండు కూటములను కాదని ఉన్న కెసిఆర్, జగన్ నష్టపోయారు. తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలను నమ్మించ వచ్చని అనుకున్నారు. గత ఎన్నికల్లో తెలంగాణ సెంటిమెంట్‌తో పాటు తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ మంచి ఇమేజ్‌తో అధికారంలోకి వచ్చారు. కానీ ఇప్పుడు 2018 నాటి పరిస్థితి ఏ మాత్రం లేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో సెంటిమెంట్ ఇక ఏ మాత్రం పనికిరాదని కెసిఆర్ గ్రహించలేక పోయారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు అయినా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు పెద్దగా నెరవేరటం లేదనే అభిప్రాయం చాలా మందిలో బలపడింది. అందుకే కెసిఆర్‌ను ఓడించారు. అందుకే విపక్ష కాంగ్రెస్ గతంలోఎన్నడూలేని రీతిలో సాగునీటి ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో భారీ ఎత్తున అవినీతి జగిందని విమర్శలు చేసింది. మిషన్ కాకతీయ కూడా అక్రమాల పుట్టగా మారిందని తీవ్రమైన ఆరోపణలు గుప్పించింది. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చి ప్రచారం చేసింది. ఇవన్నీ పనిచేశాయి. కెసిఆర్ కిందపడక తప్పలేదు. ఏపిలోనూ జగన్ స్వయంకృతంతో దెబ్బతిన్నారు. ఈ ఇద్దరూ రాజకీయంగా కోలుకోవడం ఇప్పుడు కష్టమనే చెప్పాలి.

## బీజేఎంసీలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు : మేయర్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ తెలిపారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఎర్రకుంట ప్రాంతంలో నీటి సమస్య నేపథ్యంలో ఆమె జలమండలి జీఎం, మేనేజర్‌తో మాట్లాడారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కనీసం గంట పాటైన సరైన నీటి సరఫరా అందిప్రజలకు చేరేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నీటి సమస్యపరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి తాము సిద్ధంగా ఉన్నామని, అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లి పరిష్కరిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓంనగర్ అధ్యక్షులు నవీన్, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సోనియాతో ఝార్ఖండ్ సిఎం హేమంత్ దంపతుల భేటీ

న్యూఢిల్లీ,జూలై13:ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తిరిగి పదవీ బాధ్యతలు స్వీకరించిన కొన్ని రోజులకు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో భేటీ అయ్యారు. భార్య కల్పనతో కలసి హేమంత్ సోరెన్ ఢిల్లీలో 10 జన్‌పథ్ నివాసంలో సోనియాతో సమావేశం అయ్యారు. ఇది మర్యాదపూర్వక సమావేశమేనన్న సోరెన్ లోక్‌సభ ఎన్నికల తరువాత, తాను జైలులో నుంచి విడుదల అయిన పిమ్మట సోనియాను కలుసుకోలేదు కనుక ఆమెతో భేటీ కోసం వచ్చినట్లు తెలియజేశారు. ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల గురించి సోనియాతో చర్చించారా అని విలేకరులు ప్రశ్నించినప్పుడు, 'ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి చర్చలు కొనసాగుతాయి/ ఎన్నికల గురించి చర్చించలేదు' అని సోరెన్ సమాధానం ఇచ్చారు. 'భారతీయులు అత్యంత సున్నిత మనస్కులు, సహనశీలురు. వారు వీలైనంత వరకు సహనం వహిస్తారు. సహనం కోల్పోతే వోటింగ్ ద్వారా తమ మాట వినిపిస్తారు' అని ఆయన చెప్పారు, ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజీవ్రాల్‌కు కూడా త్వరలో బెయిల్ మంజూరు అవుతుందని సోరెన్ ఆశాభావం వెలిబుచ్చారు. భూ కుంభకోణంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసు సందర్భంగా ఇడి జనవరి 31న అరెస్టు చేయడానికి ముందు జెఎంఎం ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడు హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. జైలులో సుమారు ఐదు మాసాలు గడిపిన అనంతరం సోరెన్ బెయిల్ సంపాదించి ఈ నెల 4న తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ శనివారం ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజీవ్రాల్ భార్య సునీతా కేజీవ్రాల్‌తో కూడా సమావేశం అయ్యారు. ఢిల్లీ సిఎం అధికార నివాసంలో జరిగిన ఆ సమావేశానికి ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్ కూడా హాజరయ్యారు. 'నియంతృత్వానికి వ్యతిరేకంగా ఇండియా సంఘటితంగా ఉంది' అనే వ్యాఖ్యతో ఆప్ ఆ సమావేశం వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసింది.

## రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య



నల్గొండ,జూలై13(అక్షరం న్యూస్):

రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## నగరంలో మరో భారీ మోసం

**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**

హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది.ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక.. బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్‌స్టలెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్‌స్టలెన్సీ.ఉద్యోగం ఊరికే రాదు.. 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ.. ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు.. తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది.. ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వలేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవటంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు. పరిస్థితులు చేయిదాటి పోవటంతో.. రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్‌స్టలెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్‌స్టలెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లిపోయారని.. కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు.. తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి.. నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే.. రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వకపోవడంతో.. అందరూ ప్రశ్నించడం మొదలుపెట్టారు.ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్ల చూడగా.. దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి.. బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు. పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో.. ఈ వ్యవహారంపై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న జాగృతి కన్‌స్టలెంట్ డైరెక్టర్ జగదీశ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో.. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుడ్డిగా డబ్బులు ఇవ్వొద్దని సూచిస్తున్నారు.


## ఆరు నెలల పాలన అధ్వాన్నం

**హైదరాబాద్,జూలై13(అక్షరం న్యూస్):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్ రావు సోషల్ మీడియాలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాడానికి గుప్పించిన ఆరు గ్యారంటీలు, ప్రజాపాలనలో తీసుకున్న దరఖాస్తుల అమలు గురించి ప్రశ్నించారు.తన సోషల్ మీడియా పోస్ట్ లో రఘునందన్ రావు 'ఇవి గుర్తున్నాయా ఎవరికైనా?? రాష్ట్ర ప్రజలు లైనులో నిలబడి ఫామ్ నింపి ఆరు నెలలు అయింది. కానీ ఆరు గ్యారంటీలు మాత్రం అమలుకాలే!! పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ ఇచ్చిన హామీల మీద లేకపాయే!! ఇదేనా తెలంగాణలో ప్రజా పాలన అంటే??' అంటూ నిలదీశారు. ఇదిలావుండగా బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎంఎల్ఏలు, ఎంఎల్సీలు ఒక్కొక్కరిగా కాంగ్రెస్ లోకి జంప్ అవుతున్నారు. అలా పార్టీ మారడం ఆగడం లేదని అన్నారు.

# సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది

-వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా ఇస్తాం
-రైతుల అభిప్రాయం మేరకే మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయం
-మంత్రిమండలి ఏకగ్రీవ తీర్మానం తోనే ఆగస్టు 15లోగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీచేస్తాం
-ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ 13 :**

సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నేవూరి లక్ష్మీ మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎల్లారెడ్డిపేట మండలానికి 117 వీర్నపల్లికి 34 కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు మంజూరు కాగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు,

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతినిత్యం 18 గంటలు పనిచేస్తున్నారని 7 లక్షల కోట్ల అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి రూప కల్పన చేస్తున్నారని ప్రభుత్వం కుదురుకోవడానికి కొంత సమయం పడుతుందన్నారు,

నిరుపేదలకు సహాయం అందించాలనే సదుద్దేశంతో కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలను యధావిధిగా కొనసాగిస్తున్నామన్నారు,

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం 6 గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తామని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తులం బంగారం కూడా ఇచ్చి తీరుతుందన్నారు,

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా మహిళ మనులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు,

నిరుపేదల కుటుంబాలకు భరోసా కల్పించడం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని దీనివల్ల పేదలు వ్యాధిని నయం చేసుకోవడం కోసం వివిధ ఆపరేషన్ల కోసం అప్పులు చేసుకొని వీధిపాలు కాకుండా ఉండేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంతగానో ఉపయోగపడిందన్నారు రెండు లక్షల వరకు ఉన్న ఈ పథకాన్ని 10 లక్షల వరకు పెంచడం జరిగిందని ఆయన గుర్తు చేశారు,

వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన గుర్తు చేస్తూ గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు జీరో బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని దీనిని 95% గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయడం జరిగిందన్నారు,

జీరో బిల్లు రావటం లేదని ఆందోళన పడవలసిన అవసరం లేదని 200 యూనిట్లు లోపు అర్హులైన వారి అందరికీ ఈ పథకం అమలు చేసి తీరుతామన్నారు,

ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఆనాడు ఇచ్చాం ఈనాడు కూడా ఇస్తామన్నారు, ఇందిరమ్మ పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని ఒక్కొక్క లబ్ధిదారుకు 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని దళిత గిరిజనులకు ఆరు లక్షలు ఇస్తామన్నారు,

కేంద్రంలో కాంగ్రెస్ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో 70 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు, రైతులకు ఏకకాలంలో ఒక లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతులందరికీ కొత్త రుణాలు తీసుకునే విధంగా రూపకల్పన చేసి పాసుబుక్కులు రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు,

మంత్రి మండలిలో ఏకగ్రీవంగా తీర్మానం తీసుకొని ఆగస్టు 15లోగా 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేయబోతున్నమన్నారు,

రైతుబంధును రైతు భరోసాగా మార్చడం జరిగిందని మంత్రిమండలి ఉప సంఘం రాష్ట్రంలో రైతుల అభిప్రాయాలను సేకరించి విధి విధానాలను రూపొందించి రైతుల పెట్టుబడి సహాయము దున్నేవాడికే భూమి అన్నట్టుగా వ్యవసాయం చేసే రైతులకు మాత్రమే అందజేయడం జరుగుతుందన్నారు, వాగులకు వంకలకు కొండలక కోనలకు రైతు భరోసా ఇవ్వబోమన్నారు,

ఎన్నికల హామీలో భాగంగా కార్మికులకు ప్రతి ఏటా 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు, నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు ,

ప్రజాధనం వృధా కాకుండా ఆపివేసి పేదల సంక్షేమానికి ఖర్చు చేస్తామన్నారు,

సన్న రకం వడ్లు పండించే రైతులకు 500 రూపాయల బోనస్ వానకాల పంటల నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు,

అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులు ఇస్తామన్నారు అభివృద్ధి ఆపకుండా ముందుకు సాగుదాం అన్నారు ,

మల్కపేట రిజర్వాయర్ నైన్త్ ప్యాకేజీ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడానికి సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు,

ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తారీకు లోగా సాలరీ ఇచ్చినట్లే ఇకనుంచి రైతు భరోసా కూడా సకాలంలో రైతులకు అందజేయడం జరుగుతుందన్నారు,

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి , జిల్లా నాయకులు గడ్డం నరసయ్య , ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ బోయిని రామచంద్రన్ వీర్నపల్లి డిప్యూటీ తహసిల్దార్ ఎలుసాని ప్రవీణ్ కుమార్ యాదవ్ , మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాహెబ్ , షేక్ గౌస్ బాయి, పందిళ్ళ లింగం గౌడ్, గిరిధర్ రెడ్డి మేడిపల్లి దేవానందం , శ్రీనివాస్ రెడ్డి , కొండాపురం బాల్రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, కొత్తపల్లి దేవయ్య, గూర్రం రాములు , బండారి బాల్ రెడ్డి , నంది కిషన్ , నరసయ్య సూడిది రాజేందర్, బానోతు రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు,

# సమాజాభివృద్ధిలోను సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది.

## ప్రముఖ సాహితీవేత్త శాంతారావు.





శేరిలింగంపల్లి జూలై 13 ది క్రైమ్ న్యూస్ ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం మానవ పరిణామ క్రమంలోను, సమాజాభివృద్ధిలోను సైన్స్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక, సామాజిక కార్యకర్త శాంతారావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన శిక్షణా తరగతుల్లో సైన్స్ - సమాజం అనే అంశంపై శాంతారావు ప్రసంగించారు. సాంకేతికత అభివృద్ధి చెందే కొద్దీ మానవ సంబంధాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు మానవతను పెంపొందిస్తూనే సైన్స్ వ్యాప్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో భౌతిక, మానసిక, సాంఘికపరమైన ఆరోగ్యాన్ని పెంపొందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన విషయాన్ని శాంతారావు గుర్తు చేశారు. జీవితం నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని, కొత్త విషయం నేర్చుకోని రోజున మనం చచ్చిపోయినట్లే లెక్క అని ఆయన వ్యాఖ్యానించారు. సైన్స్ ఫలితాలు పేదవారికి అందాలన్న లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక పనిచేస్తోందని హైదరాబాద్ కమిటీ గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరావు అన్నారు. అశాస్త్రీయమైన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఆర్థిక అసమానతలు తలెత్తుతున్నాయని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక ఆశయాలు, లక్ష్యాలు, సంఘ నిర్మాణం, పని పద్ధతుల గురించి గచ్చిబౌలి కమిటీ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ వివరించారు. పరిశీలన, ప్రతిపాదన, ప్రయోగం అన్న అంశాల ఆధారంగా జన విజ్ఞాన వేదిక సభ్యులు పనిచేయాలన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపజేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ఎలా ప్రచారం చేసుకోవాలో ముషీరాబాద్ కమిటీ అధ్యక్షులు అల్తాఫ్ వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం. భరత్, ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, గచ్చిబౌలి కమిటీ ప్రధాన కార్యదర్శి రాహుల్, ముషీరాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమేష్, కూకట్ పల్లి జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, అధ్యక్షులు శాంతి ఇశాన్, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు, సైన్స్ పై ఆసక్తి ఉన్నవాళు ఈ ట్రైనింగ్ క్లాసులకు హాజరయ్యారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 13 అక్షరం న్యూస్:**

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ అని అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ పొత్కపల్లి రహదారి కి నిధులు మంజూరైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కేంద్రంలో హుస్సేన్ మియ వాగు వెళ్లే రహదారి మారమ్మతులను మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాల్వ శ్రీరాంపూర్ నుంచి ఓదెల మండలం పొత్కపల్లి రహదారి అధ్వానంగా తయారైన విషయంపై ఎమ్మెల్యే స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణమునకు సిఆర్ఎఫ్ నిధుల నుంచి 25 కోట్లు మంజూరు చేశారని అదేవిధంగా కాల్వ శ్రీరాంపూర్ లో నల్లల బాయి నుంచి హుస్సేన్ మియా వాగు పోయే రైతుల రహదారి కి మరమ్మతులకు ఎమ్మెల్యే నిధులు మంజూరు చేశారు అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన అనతి కాలంలోనే గ్రామ గ్రామాన సిసి రోడ్లు వేయడం జరిగింది అన్నారు. మండల లభివృద్ధికి ప్రభుత్వం నుంచి అధిక నిధులు తీసుకొస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గజనవేన సదయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి(బాజీ పటేల్ ) ,నాయకులు బంగారు రమేష్, అల్లం దేవేందర్, సబ్బని రాజమల్లు, గోలి సుధాకర్, శివరామకృష్ణ, మాదాసు సతీష్,ఎండీ రహీం ఖాన్,ఎనగంటి రవి,పోశాల సదానందం , అటికం శంకర్ గౌడ్, ఎంపీటీసీ , చదువు రామచంద్ర రెడ్డి, రావి సదానందం, మొటం రాజశేఖర్,గాజుల మోహన్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో..చలో అసెంబ్లీ ముట్టడికి అన్ని కుల సంఘాలు పిలుపు

### బీసీ ఐక్యవేదిక చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి జూలై 13 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి బిసి ఐక్యవేదిక ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడి జూలై 15 తారీఖున బిసి ఐక్యవేదిక రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు రాజారాం యాదవ్ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శేర్లింగంపల్లి బీసీ ఐక్యవేదిక సంఘం పిలుపునిచ్చారు. అన్ని ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ కులాలన్నీ ఏకమై విద్యార్థుల పక్షాన పోరాడి విద్యార్థులకు ఉద్యోగాలు అవకాశాలు, ఉచిత విద్య ఉచిత వైద్యం ప్రభుత్వాలు కల్పించడమే లక్ష్యంగా పోరాటం చేయాలని, అన్ని కుల సంఘాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే చదువుకున్న ఉద్యోగులకు ఉద్యోగాలు కల్పన చేయాలి అని అన్నారు శేరిలింగంపల్లి బీసీ వేదిక అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ బీసీల కులగలను వెంటనే చేపట్టాలి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలకు న్యాయం జరిగే విధంగా దామాషా పద్ధతిని రిజర్వేషన్ కల్పించాలని అన్నారు బీసీ ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కృష్ణ వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరుద్యోగం పెరిగిపోయింది విద్యార్థులు ఉద్యోగాలు లేక మత్తుకు బానిసలైతున్నారు ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగాలు కల్పించాలని అన్నారు నరసింహ ముదిరాజ్, కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు పాల్గొని జూలై 15 సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## పేకాట స్థావరం పై దాడి పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

పరారిలో మరో ఇద్దరు
రూ17,200 నగదు, 04 మొబైల్స్ , 02 బైక్‌లు ,01 ఆటో స్వాధీనం



**జ్యోతి నగర్ జులై 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ రామగుండం పోలీస్ స్టేషన్ పరిధి ప్రాంతంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ రవి ప్రసాద్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, మహేందర్, కానిస్టేబుల్ ప్రకాష్, అఖిల్, మల్లేష్, రాజేందర్, సునీల్ లతో కలిసి రైడ్ చేయగా 07 గురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. మరో ఇద్దరు పారిపోవడం జరిగింది. పట్టుబడిన వారి వద్ద నుండి రూ.17,200 నగదు, 04 మొబైల్స్, 02 బైక్‌లు, 01 ఆటో ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడిన వ్యక్తులను మరియు స్వాధీనం చేసుకున్న నగదు, సెలఫోన్లు, ద్విచక్ర వాహనం, ఆటో మరియు పెకముక్కలను తదుపరి విచారణ నిమిత్తం రామగుండం పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.

పట్టుపడిన వారి వివరాలులిగోదావరిఖని అశోక్ నగర్కు చెందిన ఎంబి బషీర్ అంతర్గాం చెందిన ఆళ్లకుంట రమేష్ ఎన్ టి పి సి కి చెందిన శ్రీనివాస్ పొట్లూరి రామనారాయణ దుస్సా నరేష్ తమ్మిశెట్టి మహేష్. మరో ఇద్దరు బి రవి నరేష్ పరార్ లో ఉన్నారని ఎస్ఐ తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల పెద్దపల్లి మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య



**పెద్దపల్లి రూరల్ జులై 13 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల,నిట్టూర్,నిమ్మలపల్లి గ్రామాలలో సానిటేషన్ పై సమీక్షించిన పెద్దపల్లి ఆర్డీవో శానిటేషన్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య మాట్లాడుతూ వర్షాకాలం దుష్ట సానిటేషన్ పనులను సక్రమంగా నిర్వహించాలని డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, ఎంపీ ఓ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందిన పోలీస్ జాగిలాలతో తనిఖీలు

### -ఎస్పీ రోహిత్ రాజు...



**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై13/అక్షరం న్యూస్ :**

నిషేధిత గంజాయి అక్రమ రవాణాను నిరోధించడానికి నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు పోలీస్ జాగిలాలతో జిల్లా వ్యాప్తంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వ్యాపార సముదాయాలలో నిత్యం తనిఖీలు చేపట్టడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా డాగ్ స్క్వాడ్ లోని పోలీస్ జాగిలాలైన రీనా,గ్రేసీలు నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణను పొందడం జరిగిందని, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను కనిపెట్టడంలో ఈ రెండు జాగిలాలు సమర్థవంతంగా పనిచేస్తున్నాయన్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తూ, అక్రమార్జనే ధ్యేయంగా నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులను పట్టుకోవడానికి వాహన తనిఖీలు చేపట్టడంతో పాటు పోలీస్ జాగిలాల సహాయంతో కూడా వారిని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా నిషేధిత గంజాయిని రవాణా చేస్తున్నట్లు గానీ, విక్రయిస్తున్నట్లు గానీ సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగామొక్కల్ని నాటి పెంచాలి

**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-**

ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బసంత్ నగర్ వాస్తవ్యులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ మార్గదర్శకం లో ఆలయ ఫౌండేషన్ సభ్యులు మిట్టపల్లి రాజేందర్ జన్మదినం సందర్భంగా వెల్గటూర్ భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గోపతి జనార్ధన్ ఆధ్వర్యంలో పార్వతీ కోటేశ్వర స్వామి దేవస్థానం కోటిలింగాల రోడ్డులో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి రాజేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కల్ని నాటి పెంచాలని,వాతావరణ కాలుష్యం సమచల్యత దెబ్బతీయకుండా ఉండాలి అంటే కచ్చితంగా చెట్లు పెంచాలన్నారు. ఆలయ ఫౌండేషన్ సీఈవో రమేష్ మాట్లాడుతూ భూభాగంలో ఉష్ణోగ్రతలు పెరుగుదల కారణం వాయు కాలుష్యం కారణం చెట్లను నరికి వేయడమే కారణం అన్నారు. అదేవిధంగా గోపతి జనార్ధన్ మాట్లాడుతూ చెట్లు పెంచకపోవడం అడవులు కొట్టేయడం వలన ఓజోన్ పొర దెబ్బతిని మానవాళిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు ధనశెట్టి సత్తన్న ముడిమడుగుల భూమేష్ గట్ల రాజేందర్ సుద్దాల రమేష్ పత్తిపాక సురేష్ సప్ప తిరుపతి గరుడ చక్రపాణి నలమిల మల్లేష్ భూమయ్య శ్రీపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# పింఛన్ రికవరీ దుర్మార్గపు చర్య

**- పండు ముసలోళ్లను డబ్బులు తిరిగి ఇవ్వాలని నోటీసులు**
**-కేసీఆర్ ఇచ్చిన పింఛన్ పైసలు రేవంత్ రెడ్డి లాక్కుంటున్నడు..**
**-నాడు అర్హులుగా గుర్తించిన అధికారులకు నేడు అనర్హులు ఎలా అయ్యారు..??**
**- మున్సిపాలిటీలో 42మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలి**
**- మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్...**

భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/జూలై13/అక్షరం న్యూస్ :

కొత్తగా అనేక పథకాలు ఇస్తామని.. ఉన్న సంక్షేమ పథకాలకు వచ్చే డబ్బును పెంచుతామని దొంగ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న లబ్దిదారుల నుండి సొమ్మును వెనక్కు రాబట్టే వింత చేష్టలు మొదలుపెట్టిందని, పండు ముసలోళ్లకు ఇచ్చిన పించన్ పైసలు తిరిగి రికవరీ చెయ్యాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని, కొత్తగూడెం మున్సిపాలిటీలో 42 మందికి ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వం వృద్ధులకు, ఒంటరి మహిళలకు, చేనేత కార్మికులకు, గీత కార్మికులకు, బీడీ వర్కర్లకు ఆసరా కింద రూ. 2016, దివ్యాంగులకు రూ. 4,116 ఆర్థిక సాయం అందించిందని, మాయ మాటలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ వేలాది మంది ఆసరా పెన్షన్ లబ్దిదారుల నుండి డబ్బును ప్రభుత్వానికి వెనక్కు పంపమని నోటీసులు ఇస్తోందని, ఇది సరికాదన్నారు. ఒంటరి మహిళలుగా, అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ.. చివరి జీవితపు అంచున్న ఉన్న వృద్ధుల నుండి కేసీఆర్ సర్కారు ఇచ్చిన ఆసరా పెన్షన్ సొమ్మును తిరిగి లాక్కోవడానికి ప్రయత్నించడం రేవంత్ సర్కార్ అమానవీయ వైఖరికి నిదర్శనమన్నారు. వెంటనే పేదల మీద ఇటువంటి దుర్మార్గపు చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో అర్హులుగా ఉన్న వారిని సర్వే చేసి గుర్తించిన అధికారులు... నేడు రేవంత్ రెడ్డి పాలనలో అనర్హులని తేల్చి నోటీసులు అందజేయడం విడ్డూరంగా ఉందని, నోటీస్ అందించిన ఏడు రోజుల్లో తీసుకున్న పింఛన్ మొత్తం చెల్లించకపోతే ప్రభుత్వం నుంచి పొందుతున్న అన్నిరకాల పెన్షన్లను నిలుపుదల చేయాలని ఆదేశాలు జారీ చేయడం నిరంకుశత్వ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం పించన్ల రికవరీ పై పునరాలోచన చేసి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.



# ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సహకార రుణాలు అందచేత




**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -13(అక్షరం న్యూస్ )**
వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్తాబాద్ మండల కేంద్రం లో షాది ముబారక్ చెక్కుల వచ్చిన నేపథ్యంలో ముస్తాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేర్మెన్ అన్నం రాజేందర్ రెడ్డి, వారి పాలక వర్గం,సహకార సంఘము పరిధిలోని 12మంది రైతులకు దీర్ఘ కాలిక రుణాలు 66లక్షల రూపాయలు,ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేసారు దీనిలో గొర్రెలు, గేదెల పెంపకం కు రు 25లక్షల 50వేలు,కర్షక మిత్ర పథకం కింద 40లక్షల 50వేల రూపాయలను అందచేసారు ఈ సందర్బంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు జరుగుతుందని సహకార సంఘాలు రైతులకు రుణం ఇచ్చామా తీసుకున్నామా అన్నది కాకుండా సంఘాలు ఆ ప్రాంతాలు ఉన్నటువంటి రైతులకు అనుగుణంగా ఉపాధి మార్గాలు తీసుకొొచ్చి రైతుల ద్వారా అభివృద్ధి దిశలో తీసుకువెళ్లేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సహకార సంఘం సభ్యులు లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

# గార్లలో ఘనంగా పూరీ జగన్నాథ్ రధయాత్ర...

**రథయాత్ర లో పాల్గొన్న భక్తులు వంద యాగాలకు సమానమైన ఫలాన్ని పొందుతారు...**
**రంగు రంగులతో ముగ్గులు వేసి రధయాత్ర కు స్వాగతం పలికిన మహిళలు...**

**మహబూబాబాద్ /గార్ల /జులై 13/అక్షరం న్యూస్...**
శాస్త్రవేత్తలు కనుగొనలేని ఎన్నో అద్భుతాలు పూరీ జగన్నాథ స్వామి ఆలయం మరియు రథయాత్రలో దాగి ఉన్నాయి. ఇంతటి విశిష్టత కలిగిన పూరీ జగన్నాధ్ రథయాత్ర గార్ల పట్టణంలో శ్రీరామ దండు 108 కమిటీ, గణేష్ యువసేన, వర్తక సంఘం కమిటీల ఆధ్వర్యంలో గార్ల ఇస్కాన్ కమిటీ, ఖమ్మం ఇస్కాన్ కమిటీల సహకారంతో గార్ల లో పూరీ జగన్నాధ్ రథయాత్ర ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణ భగవాన్ స్వరూపం సంస్కృత భాషలో జగం అంటే విశ్వం, న్నాథ అంటే భగవంతుడు అని అర్థం, అంటే విశ్వం అంత పరిపాలించే భగవంతుడు పూరీ జగన్నాధ స్వామి రథయాత్రలో పాల్గొనే సువర్ణ అవకాశం గార్ల ప్రజలకు లభించింది. పురాణాల ప్రకారం పూరీ రథయాత్రలో పాల్గొన్న భక్తులు వంద యాగాలకు సమానమైన పుణ్య ఫలాలు పొందుతారని ప్రతితి. సనాతన ధర్మంలో జగన్నాధుని శ్రీ మహా విష్ణువు అవతారంగా భావించి పూజిస్తారు. రధయాత్ర అనంతరం గార్ల వర్తకసంఘం భవనంలో జగన్నాధుడు, సుభద్రాయం మరియు బలభద్రాయా స్వామికి చప్పన్ భోగ్ నైవేద్యంలతో స్వామి వారికీ నివేదన, మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. పూరీ జగన్నాధుని రధయాత్ర ను చూసేందుకు భక్తులు తరలివచ్చారు. కార్యక్రమంలో భక్తులు శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, శీలంశెట్టి రమేష్, జాటోత్



ఝాన్సీ లక్ష్మి, కట్టా రమేష్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, భూక్యా రాజు, గాజుల గణేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ ని పరిశీలించిన మున్సిపల్ అధికారులు



**చొప్పదండి/ కరీంనగర్,జులై 13 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని మండల ప్రాథమిక పాఠశాల (చింతల దగ్గర ) లోని అంగన్వాడీ సెంటర్ ని మున్సిపల్టి అదికారులు పరిశీలించినారు. ఈ సందర్బంగా పిల్లల బరువు, కొలతలు, ఆరోగ్య వివరాలను మున్సిపల్ అధికారులు తనిఖీ చేసి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా చొప్పదండి మున్సిపల్ కమీషనర్ వర్షా కాలంలో వేడి నీళ్లు తాగాలని, చేతులు శుభ్రం గా కడుక్కోవాలని పిల్లలకి సూచించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు,బీ. ప్రశాంత్,టీ. అజయ్, ఎన్. పవన్,అంగన్వాడీ టీచర్ దేవమణి, ఎంపీఎచ్.డబ్ల్యూ పుష్పలత, ఆశా కార్యకర్తలు,, అంగన్వాడీ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఇచ్చిన మాట ప్రకారం పంద్రాగస్టు లోగా 31 వేల కోట్ల రైతు రుణమాఫీ**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -13(అక్షరం న్యూస్ )
పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలో 14గ్రామాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదవారి ఇండ్లలో పెళ్లి అయిన ఇళ్లలో ఆర్థికంగా సహాయం అందించడానికి ప్రభుత్వం చేయూతనిచ్చే కార్యక్రమంలో భాగంగా ఈ కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రజల నుండి వారి ఆలోచన విధానాలను తీసుకోవాలని ప్రజా పరిపాలన అందించాలని ఎవరికి ఏ అవసరం ఉందో వాటికి అనుగుణంగా 6 గ్యారంటీల అమలుపై దరఖాస్తులు తీసుకున్నామని తెలిపారు. ఆడవాళ్లకు ఉచిత బస్సు ప్రయాణం, అదేవిధంగా 6 గ్యారంటీలు అమల్లో భాగంగా గృహజ్యోతి లో 5హామీలను అమలు చేశామన్నారు రైతు రుణమాఫీ, ఫీజు రియంబర్మెంట్, ఆరోగ్యశ్రీ 108 లాంటి పథకాలు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. గృహ జ్యోతిలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 1200 విలువ చేసే సిలిండర్ 500 కి అందించిన ఘనత కాంగ్రెస్ అని అన్నారు, గృహ జ్యోతిలో భాగంగా నియోజకవర్గానికి 3000ఇండ్లు, అందచేస్తామని,రైతు రుణమాఫీ పై మంత్రి మండలి ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలిపారు,ఆగస్టు 15 లోపు 31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు. గతంలో మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 70 వేల కోట్ల రూపాయలను ఏకకాలంలో ఒక లక్ష రూపాయలు రుణమాఫీ చేశాడని తెలిపారు. రైతు భరోసా జూన్ లో ఇవ్వాలని కానీ ఎన్నికల రావడంతో ఆలస్యం జరిగిందని రైతు భరోసా పై విధివిధానాలు తెలుసుకోవడానికి ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందిఅని . దీనిలో బట్టి విక్రమార్కా , శ్రీధర్ బాబు పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కూడిన సంఘం ఏర్పాటు చేశారని తెలిపారు. నాలుగు గోడల మధ్య ఉండి ఆలోచన చేయడం కాదు నలుగురితో కలిసి వెళ్లి వారి అభిప్రాయాలను తీసుకొని పథకాలను అమలు చేయాలని



ఉద్దేశం తో 10జిల్లాలో రైతులతో ప్రత్యక్షంగా రైతు భరోసా పై విధివిధానాల గురించి సమావేశాలు ఏర్పాటు చేసి అభిప్రాయలు తీసుకుంటున్నామని అన్నారు గత ప్రభుత్వం రైతుబంధు పేరిట రాళ్లు, రప్పలు, బీడు భూములకు 24 వేల కోట్లు అనర్హుల జాబితాలోకి వెళ్లిపోయిందని, దున్నే వాడికి భూమి లాగే వ్యవసాయం చేసే వారికి రైతు భరోసా ఇవ్వాలని చాలామంది అభిప్రాయాలు వెళ్లబుస్తున్నారని తెలిపారు అప్పర్ మానేరు అభివృద్ధి కోసం ప్యాకేజీ 9, 10, 11,12 నియోజకవర్గంలోసాగు నీరు అందజేసి సస్యశ్యామలం చేస్తామన్నారు. అంతేకాకుండా ముస్తాబాద్ మండల కేంద్రానికి అవసరమైన డిగ్రీ కళాశాల ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసే ప్రయత్నం చేస్తానని,ముస్తాబాద్ అభివృద్ధి కావలసిన అన్ని పనులు చేయడానికి ముందు ఉంటానని తెలిపారు ప్రజాలకి ఇచ్చిన ప్రతి హామీ నేరవేరుస్తాం అని అన్నారు.
ఈ కార్యక్రమం లో ముస్తాబాద్ పాక్స్ చేర్మెన్ అన్నం రాజేందర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు,మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ లు ఓరుగంటి తిరుపతి, మట్ట రమణ రెడ్డి, ఆర్ డీ ఓ రమేష్, తహసీల్దార్ సురేష్, నాయబ్ తహసీల్దార్, లబ్ధిదారులు. రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు




**కరీంనగర్, తిమ్మాపూర్ జూలై 13 (అక్షరం న్యూస్)**
అనుమతులకు మించి అక్రమంగా మోయతుమ్మెద వాగులో నుండి ఇసుక తవ్వకాలు చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపిస్తూ తిమ్మాపూర్ మండలం రేణికుంట వాగులో నిరసనకు దిగారు గామస్తులు.. ఇటీవల ప్రభుత్వ అనుమతులతో ఇసుక తవ్వకాల విషయంలో టెండర్ వేయగా అనుమతుల ప్రకారం ఇప్పటికే సదరు కాంట్రాక్టర్ ఇసుక తవ్వకాలు జరిపి డంపింగ్ చేసిన ఇసుకను వివిధ ప్రాంతాలకు తరలించారు.కొద్దిరోజుల క్రితం టెండర్ సమయం మిగిసిన కాంట్రాక్టర్ మాత్రం యధావిధిగా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి లక్షల సొమ్ము కుడబెట్టుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అసలే వర్షాలు పడక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అనుమతులకు మించి ఇసుక తవ్వకాలు జరిపితే భూగర్భ జలాలు అడుగంటిపోయి పోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పార్టీ నాయకులను పరమర్శించిన ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -13(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రానికి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీకి వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ , సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి లు ముస్తాబాద్ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి గుండెకు సంబంధించిన ఆపరేషన్ కావడంతో వారిని అనంతరం నాయకులు బుర్ర రాములు గౌడ్ అనారోగ్యానికి గురి కావడంతో వారి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మీ, షాధిముభారక్ చెక్కుల పంపిణీ

**త్వరలో 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తాం**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై13(అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.త్వరలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తాం అని ఆగస్టు 15లోపు రైతులకు రుణ మాఫీ చేసి తీరుతాం అనిరైతు భరోసా కోసం ప్రజాభిప్రాయ సేకరన చేస్తున్నాంఅని.గతంలో మాదిరిగా కాకుండా ప్రజల అభిప్రాయం సేకరించాలి అని.దున్నేవాడికే రైతు భరోసా అందించాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.రైతులను రాజులను చేయడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం అని రాబోయే రోజుల్లో తులం బంగారం కూడా ఇస్తాం అని పెన్షన్స్ పెంపు కూడా త్వరలో చేసి లబ్ధిదారులకు అందిస్తామని.కొత్తగా వచ్చాం కుదురుకుంటున్నాం.ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం.ఇచ్చిన మాటకు కట్టిబడి ఉంటాం అని 9వ ప్యాకేజీ పనులు పూర్తి చేస్తాం.ఎగువ మానేరు కు గోదారి జలాలు తెస్తామని ఆయన అన్నారు,
రామాలయంలో ప్రత్యేక పూజలు
మండల కేంద్రంలోని 700 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం దర్శించుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ విశిష్టతను ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సయ్యగౌడ్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డీ ఓ రమేష్, తహశీల్దార్ భూపతి,కాంగ్రెస్ నాయకులు కే కే మహేందర్ రెడ్డి,హమీద్,తిరుపతి,పర్శ హన్మండ్లు పాల్గొన్నారు.



# చికిత్స పొందుతూ ప్రేమికుడు మృతి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -13(అక్షరం న్యూస్ )**
పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన గంభీ రావుపేట్ మండలంలో చోటుచేసుకుంది. ముస్తాబాద్ ఎస్సై ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గంభీ రావు మండలం లింగన్నపేట్ గ్రామానికి చెందిన తుడుం శ్రీనాథ్ (24) మూడు రోజుల క్రితం ముస్తాబాద్ మండలం బంధన్ కల్ గ్రామ శివారులో పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.మందు తాగేటప్పుడు వీడియో తీసి కుటుంబ సభ్యులకు పెట్టడం తో గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం సిద్దిపేట, హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. చిన్న వయసులోనే మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న తీరు అందరినీ కంటతడి పెట్టించాయి.ప్రేమ వలెనే ఆత్మహత్య కు దారి తీసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మృతుని పెద్ద నాన్న కొడుకు తుడుం మహేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి %ఖ%ధర్యాప్తు చేపట్టినట్లు ఎస్ ఐ ఒక ప్రకటన లో తెలిపారు



## బండారి హర్షిత్. యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

**ఓదెల/ పెద్దపల్లి జులై 14(అక్షరం న్యూస్)**
శనివారం ఓదెల మండల కేంద్రంలోని అఖిల భారత యాదవ మహాసభ నిర్వహించారు యువజన విభాగంలో మండల నూతన కమిటీని ఎన్నుకోగా ఓదెల మండలం యాదవ యువజన నూతన అధ్యక్షుడిగా బండరీ వర్షిత్ యాదవ్ ను, ఉప అధ్యక్షుడుగా జంగా అజయ్ కుమార్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వేల్పుల కుమార్ యాదవ్ జిల్లా అధ్యక్షులు అట్ల సాగర్ యాదవ్ కొమ్మ సతీష్ యాదవ్, వినిత్ యాదవ్, సాయి యాదవ్, నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# వీడిన ఎమ్మార్పీఎస్ నాయకుడి కిడ్నాప్ మిస్టరీ

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ : నార్సింగిలో కలకలం సృష్టించిన ఎమ్మార్పీఎస్ నాయకుడిని కిడ్నాపర్లు విడిచిపెట్టారు. కిడ్నాప్ కు గురైన ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్, అతని స్నేహితుడు ప్రవీణ్ లను కిడ్నాపర్లు శనివారం వారి ఇంటి వద్దే వదిలేశారు. కాగా నరేందర్, ప్రవీణ్‌లను కిడ్నాపర్లు బెదిరించడంతో వారు షాక్ నుంచి తేరుకోలేదు. వివరాల ప్రకారం.. ఇటివల ఎమ్మార్పీఎస్ నాయకుడు నరేందర్, అతని స్నేహితుడు ప్రవీణ్‌లు కనిపించడం లేదంటూ వారి కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. కిడ్నాపర్స్ వారిని పోలీసుస్టేషన్ వరకు వెళ్లి వద్దామని చెప్పి నగరం నుంచి వరంగల్‌కు తరలించారు. అక్కడ వారిని ఓ గదిలో బంధించి చిత్రహింసలకు గురి చేశారు. కాగా ఈ విషయం ఎవరికి చెప్పినా ప్రాణం తీస్తామంటూ వారిని బెదిరించి ఇంటికి తీసుకువచ్చి వదిలేశారు. దీంతో వారు ఈ విషయాన్ని పోలీసులకు వివరించారు. దీంతో కేసు విచారణలో భాగంగా నిందితులను పట్టుకునేందుకు పోలీసులు గండిపేట బృందావన్ కాలనీకి వెళ్లారు. ఏకంగా కత్తులు, హాకీ స్టిక్స్ తో దాడికి యత్నించినట్లు తెలుస్తుంది. పోలీసుల పైకి బుల్ డాగ్స్ (కుక్కలను) వదలండంటూ గ్యాంగ్ సభ్యులు రెచ్చిపోవడంతో పోలీసులు కొంత భయాందోళనకు గురయ్యారు. సైట్ ఎవరిది ? ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించడంతో ఒక్కసారిగా నార్సింగి పోలీసుల పైకి రౌడీలు తిరగబడటంతో అప్రమత్తమైన పోలీసులు మరిన్ని పోలీస్ బలగాలను రప్పించారు. పోలీస్ ఫోర్స్ ను చూసి రౌడీలు అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించారు. దీంతో పోలీసులు నలుగురు నిందితులు అహ్మద్ ఖాన్, షేక్ హమ్దన్, మహ్మద్ జాఫర్, హామద్ మసూద్ పై 132 బీఎన్ ఎస్ కింద కేసు నమోదు చేశారు. అనంతరం రౌడీ షీటర్లను రాజేంద్రనగర్ ఉప్పర్ పల్లి కోర్టుకు తరలించడంతో 7 రోజుల రిమాండ్ విధించారు.

## జనాభా నియంత్రణ పద్ధతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి



జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

పెద్దపల్లి, ప్రతినిధి జూలై -11 అక్షరం న్యూస్‌బీ

జనాభా నియంత్రణ పద్దతులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి అయ్యప్ప టెంపుల్ మీదుగా తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,లి కుటుంబ నియంత్రణ పద్ధతులపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత వైద్యాధికారులకు సూచించారు. అంతర అనే ఇంజెక్షన్ మహిళలు తీసుకుంటే 3 నెలల వరకు పిల్లలు పుట్టే అవకాశం ఉండదని, దీనివల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఈ ఇంజక్షన్లు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని, అవసరమైన వారు వీటిని వినియోగించుకోవాలని డీఎంహెచ్ఓ తెలిపారు. పిల్లలు పుట్టకుండా మగవారికి ఎన్.ఎస్.వి. ఆపరేషన్లను ఎన్టిపిసి ధన్వంత్రి ఆసుపత్రి ద్వారా మన జిల్లాలో నిర్వహిస్తున్నామని, ఆడవాళ్లకు పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పిల్లలు పుట్టకుండా ట్యూబెక్టమి ఆపరేషన్ నిర్వహిస్తున్నామని అన్నారు. తాత్కాలికంగా పిల్లలు పుట్టకుండా నిరోద్ , ఐ పిల్ వాడకం పద్ధతులు ఉన్నాయని డీఎంహెచ్ఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిపిహెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న, ప్రోగ్రాం అధికారి వి.వాణిశ్రీ, వైద్యాధికారులు డాక్టర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ రామకృష్ణ, ఎం.ఎల్.హెచ్.పి లు డాక్టర్ అభినయ్, డాక్టర్ కీర్తన, స్టాటిస్టికల్ అధికారి సాలమ్మ, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, ఎంపిహెచ్ఓ టి.రాజేశం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



పెద్దపల్లి టౌన్ జూలై 13 అక్షరం న్యూస్

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ శానిటేషన్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు అన్నారు వర్షాకాలంలో వాతావరణంలో మార్పులు వస్తున్నాయని ఈ నేపథ్యంలో పారిశుద్ధ్యం క్షీణించి దోమలు వృద్ధి చెంది విష జ్వరాలతో పాటు డెంగ్యూ మలేరియా అతిసారం చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు వ్యాధుల నివారణకై తీసుకోవలసిన జాగ్రత్తలు సూచనలను సక్రమంగా నిర్వహించాలని డ్రైనేజ్ లో చెత్త నిల్వలేకుండా చూడాలని నీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయాలని మురికికాలువలు తీసిన వెంటనే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని సానిటరీ ఇన్స్పెక్టర్లను ఆదేశించారు కూరగాయల మార్కెట్ ని సందర్శించి అనంతరం మటన్ మార్కెట్ ప్రక్కన మరియు హెూల్ సెల్ దుకాణాల ముందు సిమెంట్ గాజుల ఏర్పాటు చేయాలని మార్కెట్ యజమానులు మిగిలిన కూరగాయలను బయట పడేయకుండా అందులో వేసిట్లయితే మున్సిపల్ సిబ్బంది తీసుకవెళ్తారని తెలియజేశారు ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్ సానిటరీ సూపర్ వైజర్ అనిల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి పులిపాక రాజు వార్డ్ ఆఫీసర్ భూమేష్ ఆల్కాజవాన్లు జయరాజ్ మోహన్ వేణు మేప్మా ఆర్పీ స్రవంతి మెడికల్ ఆఫీసర్ మమత ఏఎన్ఎం సరోజ ఆశ వర్కర్ మరియమ్మ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా మాజీ చైర్మన్ చిరుమిల్ల రాకేష్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి టౌన్ జూలై 12 అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ఉప్పు శివకుమార్ బోయిని మనోజ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ముద్దుబిడ్డ టీఎస్ టిఎస్ మాజీ చైర్మన్ డా.చిరుమిల్ల రాకేష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మాట్లాడుతూ చిరుమిల్ల రాకేష్ మరెన్నో పుట్టినరోజు రోజులు జరుపుకోవాలని నిండు నూరేళు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని జీవితంలో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనసారా కోరుతూ ఈ సందర్భంగా బర్త్డే కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ మోబిన్ ఉనుకొండ ప్రకాష్ బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కర్రె దేవేందర్ రెడ్డి కౌన్సిలర్స్ లైశెట్టి బిక్షపతి పెద్ది వెంకటేష్ పస్తం హనుమంతు పెంచల శ్రీధర్ ఉనుకొండ సునీల్ పుదారి శేఖర్ చిరిమిల్ల రాకేష్ స్నేహితులు పుట్ట గట్టయ్య యాదవ్ కొమరయ్య ఓం ప్రకాష్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వైద శ్రీనివాస్ వేణుగోపాల్ రావు పల్లె మధు చిల్లారపు సంతోష్ సంతోష్ గౌడ్ కంది సంపత్ సాయి లక్ష్మణ్ జైదేవ్ లడ్డు పెంచాల శ్రీకాంత్ జక్కుల శ్రీకాంత్ సుమన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# సుడిగాలి పర్యటన చేసిన బి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సితక్క









మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూలై 13(అక్షరం న్యూస్) మహబూబాబాద్ జిల్లా ఉమ్మడి మండలాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం,అధికారులు అంకితభావంతో పని చేయాలి

ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, అంతర్గత రోడ్లు, అభివృద్ధి పనులకు ఆటంకం లేకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి యువత గంజాయి, మాదక ద్రవ్యాలు (డ్రగ్స్) లకు బానిసలు కాకుండా ప్రచారం నిర్వహించి, చర్యలు తీసుకోవాలి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క,

శుక్రవారం రోజు ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజల నుండి వినతుల స్వీకరిస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐటిడిఏ) ఏటూరు నాగారం చిత్రా మిశ్రా జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కేకన్, జిల్లా అటవీ అధికారి బత్తుల విశాల్లి సంబంధిత జిల్లా అన్ని శాఖల అధికారులు ఉన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని రెండు మండలాలు గంగారం, కొత్తగూడ లాల ప్రజల సౌకర్యార్థం ప్రతీ (15) రోజులకు ఒకసారి వారికోసం ప్రజా దర్బార్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించాలని, నిర్ణయించామని, జిల్లాలో నూతన అధికారులు వచ్చిన తర్వాత మొదటిసారిగా ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, మంత్రి తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేసే అధికారులు ఇక్కడి ప్రజలకు అంకితభావంతో సేవలు అందించాలని, వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే వారికి సహాయం అందించాలని ఆమె అన్నారు ఏజెన్సీ గ్రామాల్లో సానిటేషన్, వైద్య ఆరోగ్యశాఖ, విద్య ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి ఫలాలను వారికి అందించాలని, వారి యొక్క జీవన ప్రమాణాలను పెంచాలని, ప్రజల రక్షణ, ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు అనంతరం పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, స్త్రీ శిశు సంక్షేమ, విద్య వ్యవసాయం, హార్టికల్చర్, పామ్ ఆయిల్, అటవీ, మిషన్ భగీరథ, శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించి ఎలాంటి జాప్యం లేకుండా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు

ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు క్లీనింగ్ చేపించాలన్నారు, వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు గంజాయి పండించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ యువతపై దృష్టి మరలకుండా చర్యలు తీసుకోవాలని వాటి నివారణకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు వసతి గృహాలను తనిఖీ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు,గంగారం, కొత్తగూడ జడ్పిటిసిలు పుష్పలత, రమ జెడ్పి సీఈవో నర్మద డిపిఓ హరిప్రసాద్ విద్యుత్ యస్ ఇ నరేష్ జిల్లా లాలో అన్ని విభాగాల అధికారులు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరుస కట్టి హస్తం గూటికి నాయకులు...

**బేషజాలం మరచి- చేయి చేయి కలిపి...**

**నేతల చూపు గాంధీ భవన్ వైపు...**



మహబూబాబాద్ /గార్ల /జులై 13/అక్షరం న్యూస్...

సిద్ధాంతాలు, రాద్ధాంతాలు పక్కన పెడదాం, హస్తం గూటికి చేరుదాం,అధికార పార్టీ కి జై కొడదాం, ఇది నేడు రాష్ట్రం లో ఎక్కడ చూసినా రాజకీయ నేతల్లో అలుముకుంటున్న భావన. ఎన్నికల సమరం లో నువ్వా నేనా అన్నట్టుగా తలపడిన నేతలు ఒక్కటిగా కలిసిపోతూ రెండు కత్తులు సైతం ఒకే ఒరలో ఇమడగలవు అని చాటి చెబుతూ రాజకీయాలకు సరి కొత్త భాష్యం చెబుతున్నారు భేషజాలాలు వీడి దోస్త్ మేరా దోస్త్ అంటూ ముందుకు సాగుతున్నారు .ఎన్నికలకు ముందు పలు పార్టీలలో కోటరీలు కట్టి ఒకరినొకరు రాజకీయ పరిభాషలో దూషించుకున్న, తమ అభిమాన నాయకులు నేడు అభివృద్ధికై అధికార పార్టీ లో అందరం ఒకటే అన్నట్టుగా కలసిపోవడంతో క్షేత్ర స్థాయిలో పనిచేసిన నాయకులు, కార్యకర్త లు నివ్వెరపోతున్నారు. కాకలు తీరిన నేతల నుండి చోటా, మోటా నాయకుల వరకు దండు కట్టినట్టుగా కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతీ రాజకీయ పార్టీ కి ఒక జెండా, ఎజెండా , నిర్దిష్టమైన సిద్ధాంతం వుంటుంది. అధికారం లోకి వస్తే ప్రజలకు ఏం చేస్తారో సుస్పష్టమయిన పార్టీ విధానం వుంటుంది. ఆయా పార్టీల సిద్ధాంతాలు, ఆయా పార్టీల అదినేత ల పనితీరు కు ఆకర్షితులై తమకు నచ్చిన పార్టీలో చేరినవారు ఆ పార్టీలలో క్రియాశీలకం గా పని చేస్తూ తమ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెలతారు. ఎన్నికల అనంతరం ప్రజా తీర్పు తో ఒక పార్టీ అధికారంలోకి రావడం ఇతర పార్టీలు ప్రతిపక్షం లోకి రావడం సహజమే. ప్రజా తీర్పును గౌరవించి బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీలో నాయకులుగా పని చేస్తూ ప్రజా సమస్యలపై, అదికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష నాయకులు అధికారం లేనిది అర క్షణం వుండలేం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఒకరిని చూసి ఇంకోరు అన్న చందంగా పోటీపడి సొంత పార్టీలను వీడి కాంగ్రెస్ పార్టీ వైపు బాట పట్టుతున్నారు. అధికారులు మాట వినరు, అభివృద్ధి జరగదు, గుంపులుగా కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్న పలు పార్టీల నాయకులు తమ అనుచర గణం తో చెబుతున్న మాట ఇది. ఇన్నాళ్ళు అదను కోసం చూసిన కొంత మంది ఇతర పార్టీల నేతలు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అధికారం లో వున్న కాంగ్రెస్ లో చేరుతుండగా మరికొంతమంది తమకు సరైన గౌరవం దక్కేలా కాంగ్రెస్ అధిష్టానం తో హామీ తీసుకొని మరి పార్టీ కండువా కప్పుకుంటున్నారు ఏది ఏమైనా గతం లో అధికారం లో వున్న పార్టీకి ఏమాత్రం తీసీపోని విధంగా నేడు అధికార పార్టీలోకి చేరికలు వున్నాయని చెప్పవచ్చు .ప్రజా ప్రతినిదులు, పేరు గాంచిన నాయకులు ముందు చూపుతో తమ రాజకీయ భవిష్యత్తు కు భరోసా వుండేలా తమ హంగు, ఆర్భాటం కొనసాగేలా కాంగ్రెస్ లో చేరుతున్న తరుణం లో ఎప్పుడు ఏ నాయకుడు కాంగ్రెస్ తీర్థం పుచుకొన్నున్నాడో అనే చర్చే నేడు ప్రజల్లో హాట్ టాపిక్.

# మురికి కూపంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్....





- **గత కొన్నేళ్లుగా వరద నీరుతో నిండి బురదమయంగా రోడ్లు ....**
- **వర్షాకాలమొస్తే కొన్ని కాలనీలల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్న ప్రజలు.....**

అక్షరంన్యూస్ - జవహర్ నగర్

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివృద్ధి ఊసే ఎరగని కాలనీలు ఎన్నో, గత కొన్నేళుగా వర్షాకాలామోస్తే చాలు రోడ్ల నిండా నీళ్లు, బురదమయంగా రోడ్ల తో రాత్రానక, పగలనక పనులకు వెళ్లొచ్చే ప్రజలు ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని ఇండ్లకు చేరుకోవల్సి వస్తుందంటూ, ఈ వర్షాకాలంలో పనులకు వెళ్లొచ్చే లోగ ఇంటి చుట్టుపక్కల బురదతో కానీ, వరద నీళ్లతో కానీ నిండి ఉంటాయని ప్రస్తుతానికి ఈ రోజు కురిసిన వర్షానికి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామీ కాలనీ, బిజెఆర్ నగర్, సంతోష్ నగర్, వైఎస్సార్ నగర్, మల్లికార్జున నగర్ కాలనీలతో పాటు చాలా కాలనీలల్లో ఇదే పరిస్థితి నెలకొందని... ఇలా ఉంటే మా పరిస్థులు ఏం కావాలని అధికారులను పాలకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో వర్షాకాలమోస్తే బతుకు భారంగా, భయంగా ఉంటుందనీ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం కారణంగా లోతట్టు ప్రాంతాలలో కనీసం తాత్కాలిక మరమ్మతులైనా చేయాలనీ సంబంధిత అధికారులను స్థానిక నాయకులను జవహర్ నగర్ ప్రజలు కోరారు.



# కాల్వ శ్రీరాంపూర్ లో 5వ రోజు మొహరం వేడుకలు.. పాల్గొన్న మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్



కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా జూలై 12 అక్షరం న్యూస్:మండల కేంద్రంలో మొహరం వేడుకలను  ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ పండుగ కార్యక్రమానికి కమిటీ సభ్యుల ఆహ్వాన మేరకు ముఖ్య అతిథులు మండల మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పాల్గొనడం జరిగింది. గురువారం మొహరం ఉత్సవాల్లో భాగంగా ఐదవరోజును పురస్కరించుకొని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జెండా పండుగ మరియు నూతన వస్త్రాల అలంకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ఉత్సవ కమిటీకి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలంగాణ చరిత్ర సాంప్రదాయాలు ఇలాగే కొనసాగాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు పేర్కొన్నారు. అనంతరం పీర్లకు మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజనవెన సదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, అల్లంల దేవేందర్ యాదవ్, మాజీ ఎంపిటిసి మొండయ్య, యూత్ నాయకులు రానవేన క్రాంతి కుమార్ నాయకులు సబ్బాని రాజమల్లు ఎండి రహీం, ఎనగంటి రవి, తాండ్ర సురేష్, పొట్టాల నర్సయ్య, కల్వల శ్యామ్, గోవర్ధన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), జూలై 13, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామంలో శనివారం రోజున కలెక్టర్ శ్రీహర్ష ఆదేశాల మేరకు  స్పెషల్ ఆఫీసర్ శైలజ, గ్రామపంచాయతీ సెక్రటరీ  సిబ్బందితో కలిసి డెంగీ, మలేరియా జ్వరాల నివారణ చర్యలపై గ్రామ ప్రజలకు  అవగాహన కల్పించారు.ఇంటింటికి వెళ్లి నీరు  నిల్వ తో ప్రబలే సమస్యల గురించి వివరించారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడి, మురిగినీరు  నిలిచి ఉండడం గమనించాలని,దోమల ఆవాస ప్రాంతాల్లో ప్రతిరోజు  ఫాగింగ్ నిర్వహించి, ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. డ్రైనేజీలు మురికి నీటి ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ వేయాలని సూచించారు. గ్రామ ప్రజలందరి  సమిష్టి కృషి తో బాధ్యతయుతంగా కలిసి పనిచేయాలని  కోరారు. అనంతరం పీ.హెచ్.సీ. ఆధ్వర్యంలోవైద్య శిబిరం ఏర్పాటు చేయగా, సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్యాధికారి డా.స్వప్న పరీక్షలు చేసి మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పనాస సతీష్, పీ.హెచ్.ఓ.స్వప్న, ఏ.ఎన్.ఎం. అరుణ, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శోభ, సీ.ఏ సమ్మక్క,రాజేశ్వరి తో పాటు ఆశావర్కర్లు  పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళాలో రైతులు పాల్గొని జయప్రదం చేయాలి...

**జూలై 14వ తేదీ నుండి  సెప్టెంబర్ 30 వ తేదీ వరకు ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా...**



మహబూబాబాద్ /గార్ల /జులై 13/అక్షరం న్యూస్...

పంట మార్పిడి చేసి ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగం గా మహబూబాబాద్ జిల్లా లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేళా ను జూలై 14 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు చేపడుతున్నట్లు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు  ఒక ప్రకటన లో తెలిపారు.  జిల్లా లో నీటి వసతి వున్న ప్రతి రైతు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఎకరానికి నికర ఆదాయం పొందాలని తెలిపారు. తొర్రూరు మండలం హరిపిరాలలో జరిగే కార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

**అపార్ట్ మెంట్ పై నుంచి దూకిన యువతి..**



శేరిలింగంపల్లి జూలై 13 అక్షరం క్రైమ్ ప్రతినిధి మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ పై నుండి దూకి యువతి ఆత్మహత్య, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన మియాపూర్ పోలీసులు.మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. శృతి అనే యువతి మియాపూర్ జనప్రియ అపార్ట్మెంట్స్ పై నుండి దూకి ఆత్మహత్య కు పాల్పడింది. శృతిని గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం యువతిని మియాపూర్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. తీవ్ర రక్త స్రవంతో ఉన్న యువతి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అయితే స్థానిక సమాచారంలో సంఘటన స్థలానికి మియాపూర్ పోలీసులు చేరుకున్నారు. యువతి డిప్రెషన్ కారణంగా ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పోలీసులు చెబుతున్నారు.

**బిల్డింగ్ పై నుంచి శృతి ఎందుకు దూకింది? ఎవరైనా తోసేశారా?..**

ఆ అపార్ట్ మెంట్ ను పోలీసులు పరిశీలించారు. అపార్ట్ మెంట్ గదిలో శృతి ఒక్కతే ఉంటోందా? లేక వేరే వారుకూడా ఉంటున్నారా? అనే కోణంలో విచారణ చేపట్టారు. డిప్రెషన్ లో వుంటే దేని గురించి డిప్రెషన్ లోకి వెళ్లిందనేది ఆరా తీస్తున్నారు. శృతి తల్లిదండ్రులు ఎక్కడ ఉన్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. అపార్ట్మెంట్ ఓనర్ ను కలిసి శృతి గురించి దర్యాప్తు చేస్తున్నారు. బిల్డింగ్ పై నుంచి శృతి ఎందుకు దూకింది? ఎవరైనా తోసేశారా? అనే అనుమానంతో అక్కడున్న స్థానికులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.టీ తాగితే నిజంగానే తలనొప్పి తగ్గుతుందా..? కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





శేరిలింగంపల్లి జూలై 13 అక్షరం ప్రతినిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో  ప్రభుత్వ సలహాదారుడు  వేమునరేందర్ రెడ్డి,  ఎమ్మెల్సీ మాజీ మంత్రి  పట్నం మహేందర్ రెడ్డి  సమక్షంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు  రాగం నాగేందర్ యాదవ్,  మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు  మొవ్వా సత్యనారాయణ , మాజీ కౌన్సిలర్లు  రవీందర్ రావు, మోహన్ గౌడ్  నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు  కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ  ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది అని, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని , నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , శ్రేయభిలాషుల అభిష్టం మేరకు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగినది  తెలియచేసారు.

## పెండింగ్లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలి.

పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తియ్యేలా చూడలని , పెండింగ్ ప్లైఓవర్ ల నిర్మాణం పనులు, అదేవిధంగా మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ వరకు ట్రాఫిక్ నివారించడానికి గాను ఒకే పిల్లర్ మీద మెట్రో  ప్లైఓవర్ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టేలా చూడలని ముఖ్యమంత్రి  రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా



శేరిలింగంపల్లి జూలై 13 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు షేక్ చాంద్ పాషా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గపు అభివృద్ధిని ప్రధాన అంశంగా తీసుకుని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

# ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్న మీసాల ప్రణయ్



జ్యోతి నగర్ జులై 13 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన మీసాల ప్రణయ్ ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్ లో మాజీ కేంద్ర మంత్రి డా. ఎస్ వేణుగోపాలచారి, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమీషన్ మాజీ సలహాదారు, డా. త్రిపురాన వెంకటరత్నం, ప్రముఖ సినీ నటులు కేవి ప్రదీప్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ చేతులమీదుగా అవార్డు అందుకొన్నారు.

## సమాజాభివృద్ధిలోను సైన్స్ కీలక పాత్ర పోషిస్తుంది

**ప్రముఖ సాహితీవేత్త శాంతారావు.**





శేరిలింగంపల్లి జూలై 13 అక్షరం ప్రతినిధి శేరిలింగంపల్లి నియోజకవర్గం మానవ పరిణామ క్రమంలోను, సమాజాభివృద్ధిలోను సైన్స్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రముఖ సాహితీవేత్త, సాంస్కృతిక, సామాజిక కార్యకర్త శాంతారావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన శిక్షణా తరగతుల్లో సైన్స్ - సమాజం అనే అంశంపై శాంతారావు ప్రసంగించారు. సాంకేతికత అభివృద్ధి చెందే కొద్దీ మానవ సంబంధాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆయన విచారం వ్యక్తం చేశారు. జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు మానవతను పెంపొందిస్తూనే సైన్స్ వ్యాప్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లల్లో భౌతిక, మానసిక, సాంఘికపరమైన ఆరోగ్యాన్ని పెంపొందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పిన విషయాన్ని శాంతారావు గుర్తు చేశారు. జీవితం నిరంతరం నేర్చుకునే ప్రక్రియ అని, కొత్త విషయం నేర్చుకోని రోజున మనం చచ్చిపోయినట్లే లెక్క అని ఆయన వ్యాఖ్యానించారు. సైన్స్ ఫలితాలు పేదవారికి అందాలన్న లక్ష్యంతో జన విజ్ఞాన వేదిక పనిచేస్తోందని హైదరాబాద్ కమిటీ గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరావు అన్నారు. అశాస్త్రీయమైన అభివృద్ధి కార్యక్రమాల వల్ల ఆర్థిక అసమానతలు తలెత్తుతున్నాయని చెప్పారు. జనవిజ్ఞాన వేదిక ఆశయాలు, లక్ష్యాలు, సంఘ నిర్మాణం, పని పద్ధతుల గురించి గచ్చిబౌలి కమిటీ అధ్యక్షులు ఎన్. శ్రీనివాస్ వివరించారు. పరిశీలన, ప్రతిపాదన, ప్రయోగం అన్న అంశాల ఆధారంగా జన విజ్ఞాన వేదిక సభ్యులు పనిచేయాలన్నారు. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందింపజేయాలని సూచించారు. జన విజ్ఞాన వేదిక కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ఎలా ప్రచారం చేసుకోవాలో ముషీరాబాద్ కమిటీ అధ్యక్షులు అల్తాఫ్ వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు ఎం. భరత్, ప్రధాన కార్యదర్శి ఎం. రవీంద్రబాబు, గచ్చిబౌలి కమిటీ ప్రధాన కార్యదర్శి రాహుల్, ముషీరాబాద్ కమిటీ ప్రధాన కార్యదర్శి భీమేష్, కూకట్ పల్లి జోన్ కమిటీ ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ, అధ్యక్షులు శాంతి ఇశాన్, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలు, సైన్స్ పై ఆసక్తి ఉన్నవాళ్లు ఈ ట్రైనింగ్ క్లాసులకు హాజరయ్యారు.

# అధిక శబ్దం చేసే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను రోడ్ రోలర్ తో తొక్కించిన పోలీసులు...





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద డిఎస్పీ నాగేశ్వరరావు, పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అధిక శబ్దం వచ్చే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించారు, ఈ సందర్భంగా డిఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ.... కామారెడ్డి పోలీసులు విస్తృతంగా తనకిలో భాగంగా అధిక శబ్దం వచ్చే సుమారు 60 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను ధ్వంసం చేయడం జరిగిందని ,ఈ సైలెన్సర్లను పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ ద్వారా ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. కామారెడ్డి ప్రజలందరికీ పోలీసుల సూచన మేరకు ప్రజలకు ఇబ్బంది కలిగించే సైలెన్సర్లను బిగిస్తే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే వారి పైన కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. వాహనాలు ఏదైతే కంపెనీ నుండి తయారవుతున్నాయో వాటినే ఉంచుకోవాలని, మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని ప్రజలందరికీ పోలీస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నమన్నారు.

# కేరళ రాష్ట్రంలోని కొల్లం లో జరిగే ఇండియా హాకీ సబ్ జూనియర్ సౌత్ జోన్ ఛాంపియన్షిప్ 20 24 గానూ ఎన్నికైన జడ్పీహెచ్ఎస్ గర్గుల్ పాఠశాల విద్యార్థులు...



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ఈనెల 19 నుండి 26 వరకు కేరళ రాష్ట్రంలో ని కొల్లంలో జరిగే హాకీ ఇండియా సబ్ జూనియర్ సౌత్ జోన్ చాంపియన్షిప్ 20 24 సెలెక్షన్ పోటీలలో కామారెడ్డి జిల్లా నుండి పురుషుల విభాగంలో జె.దినేష్, పి.తులసి కుమార్, మహిళల విభాగంలో కే.వీన, కే.భవాని ఎన్నిక కావడం జరిగింది ఇట్టి సెలక్షన్ గచ్చిబౌలి స్టేడియంలో పూర్తి చేయడం జరిగింది. సెలక్షన్ కాబడిన ఆటగాలను జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షులు నీలం లింగం, ప్రధానోపాధ్యాయులు వై. ఎల్లయ్య అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఎన్ మధుసూదన్ రెడ్డి, కోచ్ ఆంజనేయులు కే అజయ్ పాల్గొన్నారు.ఎంపికైన అయిన క్రీడాకారులు నలుగురు కూడా జడ్పీహెచ్ఎస్ గర్గులు పాఠశాలలో చదువుతున్నా విద్యార్థులవడం చాలా సంతోషమని జెడ్ పి హెచ్ ఎస్ గర్గుల్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# కే.సి.ఆర్ తోనే మా పయనం

- బి.జే.పిలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఖండించిన ఎం.పి వద్దిరాజు
- పలు చానళ్ళు,పత్రికలు వాస్తవ విరుద్ధమైన ప్రచారాలు చేయటం విచారకరం

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,ఉద్యమవీరుడు కే.సి.ఆర్ తోనే తమ పయనమని స్పష్టం చేశారుభారత రాష్ట్ర సమితి (బి.ఆర్.ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,ఎం.పి వద్దిరాజు రవిచంద్ర. బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను వద్దిరాజు తీవ్రంగా ఖండించారు. శనివారం జరిగిన సమావేశంలో వద్దిరాజు మాట్లాడుతూ బీజేపీలో తాము చేరుతున్నట్లు, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ విలీనం అవుతున్నట్లు కొన్ని పత్రికలు, ఛానెళ్లలో వెలువడుతున్న వార్తలు,కథనాలలో ఏ మాత్రం నిజం లేదని,అవి అభూత కల్పనలని కొట్టిపారేశారు.టీవీ ఛానెల్స్ కొన్ని బీఆర్ఎస్ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు, బలహీనపర్చేందుకు అదే పనిగా నిరాధారమైన,వాస్తవ విరుద్ధమైన కథనాలను ప్రచారం చేయడం తీవ్ర విచారకరమన్నారు.తాము బి.ఆర్.ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోనే ముందుకు సాగుతామని ఎంపీ స్పష్టం చేశారు.

# డిప్యూటీ తహసిల్దార్ వేధింపులతో రికార్డు అసిస్టెంట్ ఆత్మహత్య





- సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్న తెడ్డు ప్రశాంత్...
- సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తాడ్వాయి రికార్డు అసిస్టెంట్ ప్రశాంత్ డిప్యూటీ తహసిల్దార్ వేధింపులు భరించలేక చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.తాడ్వాయి డిప్యూటీ తహసీల్దార్ వేధింపులు భరించలేక రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన కామారెడ్డి మండలంలో జరిగింది.

రామారెడ్డి మండలం కన్నాపూర్ తండా గ్రామ శివారులో ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.కామారెడ్డి మండలం గూడెం గ్రామానికి చెందిన తెడ్డు ప్రశాంత్ 30 సంవత్సరాలు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు తాడ్వాయి మండల తహసిల్దార్ కార్యాలయంలో వీఆర్ఏ గా విధులు నిర్వహిస్తున్నారు. తాడ్వాయి మండల డిప్యూటీ తహసీల్దార్ వేధింపులు భరించలేకనే ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడు ఆత్మహత్య చేసుకోకముందు రాసిన సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని మృతదేహాన్ని పోస్ట్ మాస్టర్ నిమిత్తం కామారెడ్డి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసుకు దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ సోదరుడు గతంలో చాలా సార్లు డిప్యూటీ తహసీల్దార్ తనను బాధ పెడుతున్నాడని చెప్పినట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉన్నాయోమోనని మేము పెద్దగా పట్టించుకోలేదని అన్నారు. ఈ సంఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు వెళ్ళేవిధంగా చూడాలని కోరారు.డిప్యూటీ తహసీల్దార్ పై చర్యలు తీసుకుని,మా సోదరుడుకి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు వారికి న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా వారాహి అమ్మవారి యాగ నిర్వహణ






హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

మండల పరిదిలోని గంగారం గ్రామంలోనిబ విశ్వహరిహర పీఠంలో శనివారం ఘనంగా శ్రీ వారాహి అమ్మవారి యాగ కార్యక్రమాన్ని శ్రీ విశ్వహరిహర పీఠాదిపతులు పెద్దింటి సూర్యనారాయణమూర్తి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో భక్తులు తమ స్వహస్తాలతో అమ్మవారికి కుంకుమ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఉదయం 9 గంటల నుండి నిర్విరామంగా సహస్రాధిక హెూమ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యురాలు డా? శ్రీమతి మట్టా దయానంద్ రాగమయి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డామట్టా దయానంద్ విజయ్ కుమార్ లు పాల్గొని వారాహి అమ్మవారికి కుంకుమార్చన, చేశారు.అనంతరం పీఠాధిపతులు మట్టా దయానంద్ ను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు.అదేవిధంగా ఎం.ఎస్.ఎం.ఈ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ వేణుగోపాల్ రావు, డిప్యూటి వైస్ చైర్మన్ కామేష్ గౌడ్ , చీమకుర్తి హరీష్ , సెంట్రల్ ఎం.ఎస్.ఎం.సి వైస్ చైర్మన్ అమరేశ్వరరావు, సోషల్ జస్టిస్ ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ ప్రసాద్ రెడ్డి , ప్రముఖ పంచాంగకర్త కారుపర్తి నాగేమల్లేశ్వరరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.అమ్మ వారి అనుగ్రహ ఆశీస్సులతో ప్రజలందరికీ ఆయురారోగ్య, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని నిర్వహించినట్లు పీఠం వ్యవస్థాపకులు, పంచాంగ కర్త శ్రీ పెద్దింటి సూర్యనారాయణ మూర్తి తెలియజేశారు.ఈ కార్యక్రమములో సత్తుపల్లి పరిసరప్రాంత భక్తులతో పాటు ఆంధ్ర సరిహద్దు ప్రాంతాల నుండి భక్తులు భారీగా హాజరయ్యారు. హజరైన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని పీఠాధిపతులు ఏర్పాటు చేశారు.

# మొక్క నాటుదాం..పుడమి తల్లి రుణం తీర్చుకుందాం.

- మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత.
- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్
- విశ్వశాంతిలో ఘనంగా వన మహెూత్సవం.
- మొక్కలు నాటి ,ర్యాలీ చేసిన విద్యార్థులు.





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

మొక్కలు నాటుదాం ,పుడమి తల్లి రుణం తీర్చుకుందామన్నారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్.శనివారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన వనమోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ దయానంద్ ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు , సత్యనారాయణ, ఉపాధ్యాయులు , విద్యార్థులతో కలిసి ర్యాలీ తీశారు. అనంతరం పాఠశాల వీధిలో, ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం మొక్కలు ప్రాధాన్యత గురించి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనాదిగా వృక్షాలను దైవంగా ఆరాధించే సంస్కృతి మనదని,ఔషధ గుణం లేని చెట్టు అంటూ ఈ భూమి మీద లేదని విద్యార్థులకు వివరించారు .చెట్టు చల్లని నీడనందించడమే కాకుండా,కాయనిచ్చి ,నీడనిచ్చి, గాలినిచ్చి , వాననిచ్చి, ప్రాణవాయువునిచ్చి బ్రతికిస్తుందని,తన శ్వాస ఆగిన రోజు కట్టెగా మారి బ్రతుకుతెరువునిస్తుందన్నారు.వాతావరణ సమతుల్యత లోపించిందని, వర్షాకాలంలో సకాలంలో వానలు రావడం లేదని,ఎండలు భరించలేని విధంగా ఉష్ణోగ్రతలను పెంచుతున్నాయన్నారు.పర్యావరణాన్ని కాపాడటానికి ఒకే ఒక్క మార్గం మొక్కలు పెంచడమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణిగణేష్,గాదె చెన్నారావు,మానుకోట ప్రసాద్,శ్రీను,ఆనంద్,కమల్ పాషా,పార్థసారది రెడ్డి,రమేష్,పాఠశాల ప్రదానోపాద్యాయులు పసుపులేటి నాగేశ్వరరావు, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన

**లబ్ధిదారులకు సి.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ,పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారని, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1:30 గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫ%శీ%డ్ లబ్ధిదారులకు మంత్రి చెక్కులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, సాయంత్రం 4:30 గంటలకు ఆరెంపులలో బీటీ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడులో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు.సాయంత్రం 5:30 గంటలకు తనగంపాడు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## గుడుంబా అమ్మితే కఠిన చర్యలు



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

రాయికల్ మండలం ధర్మాజిపేట, గాంధీ తండా, రాజనగర్ తండా గ్రామాలలో ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులు దాడులు చేసి 450 లీటర్ల బెల్లం పానకం, 5 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేయునైనది. సీఐ సర్వేశ్వర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా గుడుంబా అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని....గతంలో అమ్మిన వారందరిని ముందస్తుగా తహసీల్దార్ వద్ద లక్ష రూపాయలకు బైండోవర్ చేశామని మళ్ళీ అమ్మితే లక్ష లేదా జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించారు.ఇట్టి దాడులలో సీఐ సర్వేశ్వర్, రాయికల్ పోలీస్ ఎస్ ఐ అశోక్, ఎక్సైజ్ ఎస్ఐ స్వప్నలు మరియు పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ చేసేందుకు లయన్స్ క్లబ్ చక్కని వేదిక

**సేవలను మరింత విస్తృత పరచాలి........**

**లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం........**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

నిరుపేదలకు సేవ చేయడానికి లయన్స్ క్లబ్ ఒక చక్కని వేదిక అని లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం అన్నారు.రాయికల్ లయన్స్ క్లబ్ 12వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం రాయికల్ పట్టణంలోని ఆర్.ఆర్ గార్డెన్ లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ మోర బద్రేశం,రీజియన్ చైర్ పర్సన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి హాజరై 2024 -25 సంవత్సర నూతన అధ్యక్షులుగా మచ్చ శేఖర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,కోశాధికారి కట్ల నర్సయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,కుర్మా సుదర్శన్ రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా దాసరి గంగాధర్,బొడగం అంజిరెడ్డి,బొమ్మకంటి నవీన్,సుధవేని మురళి, కొయ్యేడి మహిపాల్ రెడ్డి,పారిపెల్లి శివ ప్రసాద్ ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత సంవత్సరం నిరుపేదల కోసం 59 సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగించడంలో ముందు వరుసలో ఉన్న రాయికల్ లయన్స్ క్లబ్ ఆ స్థానాన్ని సుస్థిర పరుచుకోవాలని సూచించారు.శుద్ధ నీటి కేంద్రం,బాడీ ఫ్రీజర్ లాంటి శాశ్వత సేవలతో పాటు భవిష్యత్తులో నిరుపేద ప్రజలకు ఉపయోగపడే మరిన్ని శాశ్వత సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు కంటి వైద్య శిబిరాలు,మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యత,పర్యావరణ పరిరక్షణ,విద్యార్థులకు విద్య పట్ల ప్రోత్సాహం, విద్య ఉపకరణాల కల్పన,ఆరోగ్యం,నిరుపేదలకు ప్రోత్సాహం లాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.అనంతరం నూతన అధ్యక్షులు మచ్చ శేఖర్ మాట్లాడుతూ క్లబ్ సభ్యుల సహకారంతో రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లయన్ మోర హన్మాండ్లు, జోన్ చైర్పర్సన్ గడ్డం శంకర్ రెడ్డి,ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ ఆడెపు మధు,గుంటుక చంద్రప్రకాశ్, ప్రవీణ్,మాజీ జోన్ చైర్పర్సన్ మ్యాకల రమేష్,బత్తిని భూమయ్య,కాటిపెల్లి రాంరెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్,మాజీ అధ్యక్షులు ఆదిరెడ్డి,కోశాధికారి గంట్యాల ప్రవీణ్,ఎం జె ఎఫ్ సభ్యులు గంప ఆనందం,ఇందూరి గంగాధర్,క్లబ్ సభ్యులు వాసం స్వామి,వాసం ప్రసాద్,కట్కం కళ్యాణ్, కొత్తపెల్లి రంజిత్,ఆడెపు రాంప్రసాద్,నిమ్మల వెంకట్ రెడ్డి,జక్కుల చంద్రశేఖర్,ఎలిగేటి అనీల్,సామల్ల గోపాల్, బెక్కెం తిరుపతి, జిల్లాల సూర్యం రెడ్డి, సాంబారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పాఠశాల నుండి బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులు జెయన్ అశోక్ (ఇంగ్లీష్),ఎం.స్వప్న(ఫిజికల్ సైన్స్),సి హైచ్. బాపురావ్ (గణితం),కె. ఉదయ శ్రీ (బయో సైన్స్),వి. భవాని (తెలుగు) ఉపాధ్యాయులను పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,2013-2014 కు చెందిన పూర్వ విద్యార్థులు,యువజన సంఘల సభ్యులు ,నాయకులు ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కోదండపాణి,ఉపాధ్యాయుడు కోల రమేష్,నాయకులు సున్నం సత్యం, గుమ్మల రమేష్,నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, రాధారపు దేవదాస్, తరి రామానుజం,పాఠశాల కమిటీ చైర్మన్ రాధరపు పద్మ విధ్యర్ధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేల్ గ్రామం లో రైతులు ఇబ్బంది పడుతున్న తరుణంలో వర్షాల కోసం బొడ్రాయికి అభిషేకం

**శ్రీ రామలింగేశ్వర స్వామి గుడి చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి-కల్పన దంపతుల ఆధ్వర్యంలో...**





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

వర్షాలు కురవాలని, పంటలు పండాలని కోరుతూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని సర్వేల్ గ్రామంలో మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకం నిర్వహించారు. శనివారం రోజున శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గుత్తా శేఖర్ రెడ్డి - కల్పన దంపతుల ఆధ్వర్యంలో మహిళలు జలాభిషేకం నిర్వహించారు. రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్న తరుణంలో రైతులకు పంటలు బాగా పండాలని, రైతులకు బాగా వర్షాలు కురవాలని మహిళలంతా నీటి బిందెలతో, వర్షాలు కురవాలని పాటలు పాడుతూ గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఆటలు ఆడారు. పాటలు పాడారు. అనంతరం బొడ్రాయిలకు అభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ మహిళలు, మాజీ గుడి చైర్మన్లు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పిటిసిలు, సింగల్ విండో డైరెక్టర్లు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి నియామకం...

**శుభాకాంక్షలు తెలిపిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్...**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా గచ్చిబౌలి స్టేడియంలో పదవి బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కె శివ సేనా రెడ్డి ని తెలిపిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకులు, కూకట్ పల్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి రాహుల్ సింగ్ చౌహాన్, భాస్కర్, గిరి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్దుల తల్లిదండ్రులు రాస్తారోకో

- **పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలంటూ అందోళన**
- **ఉన్నతాదికారులు దృష్టి పెట్టాలంటూ నిరసన**





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ఖమ్మం జిల్లా ,వైరా మండలం రెబ్బవరం గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండు గంటల పాటు రోడ్డుపై బైఠాయించటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.ప్రయాణీకులు తీవ్ర అవస్థలు పడ్డారు.ఈ సందర్బంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా, రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో , విద్యార్థులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారని మండిపడ్డారు. విద్యార్దులకు కేటాయించిన భవనంలో ఇరుకు గదులు ఉండటంతో తమ బిడ్డలు అవస్థలు పడుతున్నారని, విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్, డార్మెటరీ , డైనింగ్ హాల్ తదితర వసతులు లేకపోవటంతో నరకం అనుభవిస్తున్నారన్నారు. 300 మంది విద్యార్థులకు సరిపడే భవనాన్ని , రెండు స్కూళ్లను కలిపి సుమారు 800 మంది విద్యార్థులకు ఒక్కటే భవనం కేటాయించటం సిగ్గుచేటని,చిన్నారులు ఎలా ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కు టాయిలెట్స్ ,బాత్రూమ్స్ ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, స్నాక్స్ అందజేయాలని డిమాండ్ చేశారు.ఉన్నతాదికారులు పర్యవేక్షణ లేకపోవటంతో ఎవరిష్టమెచ్చినట్లు వారు ప్రవర్తిస్తున్నారన్నారు.ఇలాగే కొనసాగితే జిల్లా కలెక్టర్ దృష్టికి విద్యార్దుల సమస్యలను తీసుకెళ్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా పాఠశాల నిర్వహణను సక్రమంగా నిర్వహించాలని లేనిపక్షంలో అందోళన తీవ్రతరమవుతుందన్నారు.

## ఓటేసిన పాపానికి......ప్రజల బతుకులపై కాటేస్తున్నారు..!!

- **మాజీ జెడ్పిటిసి. మాజీ ఏఎంసి చైర్మన్ ఆగ్రహం...**
- **వంటుగ్యాస్ పై.... సబ్సిడీ...ఎటువాయే.....??**
- **ఉచిత కరెంటు 200 యూనిట్లు అది ఎవరికి లాభం..?**
- **రైతుబంధు పై.. ప్రభుత్వానికి రోకే.. లేదు..**
- **ఆరు గ్యారెంటీలు ఆగమాయెనా...??**





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ఎన్నికల్లో మేము ఇది చేస్తాం అది చేస్తాం అని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు, గారడీ మాటలతో ఉచిత పథకాలతో ప్రజలను లో బరుచుకుని, అబద్ధపు జూట పథకాలను ప్రజలకు ఆరు గ్యారెంటీలు నిక్కచ్చిగా అమలు చేస్తామంటూ గత సుమారు 6 నెలల నుండి చూస్తూ ఉన్నాం అందిస్తామంటూ గద్దెనెక్కిన ప్రభుత్వం. ఈ ఉచిత పథకాలతో ఏ ఒక్కటి కూడా అమలులోకి రాకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రజలు ఆగ్రహించుకుంటున్నారని, సిద్దిపేట జిల్లా దుబ్బాక మాజీ మార్కెట్ ఏఎంసీ చైర్మన్ గుండెల్లి ఎల్లారెడ్డి మాజీ జెడ్పిటిసి అబ్బుల రాజలింగం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితా పథకాలతో గద్దెనెక్కి మేము గ్యారెంటీ పథకాలు ఇస్తున్నామంటూ కరెంటు మరియు గ్యాస్ మీద ఇంతవరకు ఏ ఒక్కరి కూడా స్పష్టంగా, ఉచితంగా వచ్చిన పాపన పోలేదని ఇప్పటికీ గ్యాస్ ఒక్క సిలిండర్పైపై సబ్సిడీ రుణం రాకపోవడం బాధాకరమని అదే విధంగా నిరుపేద కుటుంబాలకు కూడా ఏ ఒక్కరికి 200 యూనిట్లు సరిపోవడం లేదని, దాని పేరుకే 200 యూనిట్లు అని ప్రభుత్వం ప్రకటించడం నిరుపేదలపైన గుద్ది బండంగా మారిందని అన్నారు. సామాన్య కుటుంబం కూడా 200 యూనిట్లు సరిపోడం లేదని అదేవిధంగా గ్యాస్ ధర 500 రూపాయలు అని చెప్పి ఇప్పటివరకు సబ్సిడీ ఏ ఒక్కరు కూడా వారి ఖాతాలో జమ కాకపోవడం వారికి అందకపోవడం చాలా బాధాకరమని వారు అన్నారు. విద్యుత్ బిల్లులు అధికంగా ఇష్టానుసారంగా వస్తున్నాయని, ఏ ఒక్కరికి కూడా 200 యూనిట్ల పేరుకే నా తూతూ మంత్రంగా మారింది అన్నార ఈ మూసపూరితమైన పథకాలు పెట్టి ప్రజలను ఆగం చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా రైతుబంధు రైతులకు అందకపోవడం పడకపోవడం రైతులను ముంచే ప్రభుత్వంగా పేరుగాంచిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. మరెన్నో పథకాలు ప్రభుత్వం ఇంతవరకు ఇప్పటివరకు అందించకపోవడం చూస్తుంటే ఇది మోసపూరితమైన ప్రభుత్వముగా ఉందని ప్రజలు గ్రహించాలని వారు అన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

**నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలు, కార్యకర్తల అభీష్టం మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరా...**



శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రభుత్వ సలహాదారుడు వేమునరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి గార్ల సమక్షంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు మొవ్వా సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శనివారం కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని, నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషుల అభిష్టం మేరకు మరియు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నానని అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఏడు నెలలుగా నియోజకవర్గంలో అభివృద్ధి కుంటపడింది అని, కాంగ్రెస్ పార్టీ లో చేరితే అభివృద్ధి చెందుతుంది అని తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతులకు పెద్ద పీట వేయాలని, సీసీ రోడ్లు, యూజీడీ నిర్మాణ పనులకు, చెరువుల సుందరికరణకు, పార్కుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తియ్యేలా చూడలని, పెండింగ్ ఫ్లై ఓవర్ ల నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని అదేవిధంగా మియాపూర్ నుండి బీహెచ్ఈఎల్ వరకు ట్రాఫిక్ నివారించడానికి గాను ఒకే పిల్లర్ మీద మెట్రో మరియు ఫ్లై ఓవర్ నిర్మాణం పనులు త్వరితగతిన చేపట్టేలా చూడలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా దీనికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని, త్వరలోనే పనులు జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పోరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన...


- **సీఐటీయూ నాయకుల ముందస్తు అరెస్టు...**
- **కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చెయ్యడం అప్రజాస్వామికం....**
- **సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్...**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి జె ఎన్ టి యు హెచ్ కీ వస్తున్న సందర్భంగా బాలానగర్ మండలంలో స్థానిక పోలీసులు సిఐటియు నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ అరెస్ట్ లల్లో సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, ఆశ యూనియన్ నాయకులు అనిత,సబియా, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, యూనియన్ నాయకురాలు వసంత లక్ష్మి, ఎస్ ఎఫ్ ఐ విద్యారి నాయకులు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు జి. కార్తిక్ లను ముందస్తు అరెస్ట్ లు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్త రంగాల కార్మికుల కు జీతాలు పెంచుతాం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ వారి గురుంచి మాట్లాడకుండా కాలయాపన చేస్తుంది అని కాంగ్రెస్ ప్రభుత్వం నీ హెచ్చరించారు. అక్రమ అరెస్టు లతో కార్మికుల ఉద్యమాలను ఆపలేరు అని హెచ్చరించారు. ఆశ, అంగన్వాడీ ల జీతాలు పెంచాలని లేని పక్షంలో తప్పకుండా అడుగు అడుగున అడ్డుకుంటాం అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో భయం మొదలైంది అని కార్మికుల ను నిర్బంధం చేసే ఏ ప్రభుత్వాలు బాగు పడ్డాడట్లు చరిత్ర లో లేదు అని ప్రశ్నించారు. కార్మికులు అరెస్ట్ లకు నిరసనగా నల్ల బ్యాడ్జీల తో నిరసన చేసిన మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఆశ వర్కర్స్ అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## బీర్పూర్ మండలంలో తుపాకీ కలకలం...



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో ఓ వ్యక్తి వద్ద తుపాకీ ఉందన్న విషయం కలకలం రేపింది. మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి దగ్గర తుపాకి దొరికిందని మండలంలోని ప్రజలందరూ చర్చించుకోవడం చర్చనీయంశమైంది. పోలీసులు రంగంలోకి దిగి మొత్తం గాలింపు చర్యలు చేపట్టారు. అంతలోనే ఆ వ్యక్తి దొరకడంతో ఫోటో షూటింగ్ కోసం వాడినట్టు తెలిపినట్లు బీర్పూర్ ఎస్సై కుమార స్వామి తెలిపారు. అయితే రివాల్వర్ ను అమెజాన్ ఆన్లైన్ లో తెప్పించమని ఫోటో షూటింగ్ కోసం వాడుతున్నామని పోలీసులకు చెప్పడంతో విస్తుపోయారు. నిజం చెప్పండి ..నిప్పు లేకుండ పొగ రాదు.. నిజం చెప్పండి అని ప్రశ్నించారు.. డుబ్లికేట్ రివాల్వర్ అయితే ఇంత పబ్లిసిటీ కాదు అని ఎస్సై నిలదీయడంతో కంగుతిన్నారు. పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని ఎస్సై కుమార స్వామి తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సీనియర్ నేత పాపిరెడ్డి నగర్ కంటెస్టెండ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి...

**కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి లక్ష్యంగా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు పడుతున్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లోని టిపీసీసీ అధ్యక్షులు, తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నివాసంలో వారి చేతుల మీదుగా పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని మరియు ఇతర స్థానిక పాపిరెడ్డి నగర్ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శేరిలింగంపల్లి పరిలో అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళు న్నాడని ముఖ్య అంశంగా భావించి కాంగ్రెస్ లో చేరారని, అదేవిధంగా తాము కూడా పాపిరెడ్డి నగర్ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ లో చేరామని తెలిపారు. పాపిరెడ్డి నగర్ లో ఎప్పుడు ఏలాంటి సమస్య వచ్చినా పార్టీల కతీతంగా అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ రెడ్డి దేవేందర్ రెడ్డి, మాయ బాలనరసయ్య, డాకూరి అక్కిరెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, శోభా కృష్ణారెడ్డి, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, కరుణ శ్రీ రెడ్డి, పద్మ,లక్ష్మమ్మ యాదవ్, భూలక్ష్మి మరియు ఇతర కాలనీ వాసులు సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో కాంగ్రెస్ లో చేరారు.

## ముదిరాజ్ ల రిజర్వేషన్ కోసం అన్ని సంఘాలు ఏకం అయి ఐక్య ఉద్యమాలు చేయాలి

**మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

"పల్లె పల్లె కు మెపా పయనం" లో భాగంగా శనివారం నాడు సంగెం మండలం,నల్లబెల్లి గ్రామంలో గ్రామ మత్స్య శాఖ ఛైర్మెన్ నీరటి రాజు ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి మెపా తెలంగాణ (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ )రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో లో చేర్చిన ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశం ను పరిష్కరించాలని, లేనిచో అన్ని ముదిరాజ్ సంఘాలు ఐక్య ఉద్యమాలు చేస్తారని అన్నారు.మేము ఎంతో మాకు అంత వాటా ఇవ్వాలని, అనంతరం రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలలో ముదిరాజ్ లు తమ సత్తా చాటాలని అందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం ముదిరాజ్ లు అందరూ ముక్త కంఠం తో ఐక్య నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో నీరటి సూరయ్య, సారంగం, సమ్మయ్య,సంపత్,ఐలయ్య, రాజు, సుధాకర్,యెడ ఎల్లయ్య,సతీష్ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడి గా జూలూరి కిరణ్ కుమార్,ఉపాధ్యక్షుడి గా జలగం రవికుమార్ ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ.,తొర్రూర్ పట్టణం లోని మొబైల్ షాపు లు యాజమాన్యం అంత కలిసి ఒక యూనియన్ గా ఉండి కస్టమర్ నుంచి వచ్చే సమస్య ల ను పరిష్కరిస్తూ అలాగే యూనియన్ లో అందరు బాధ్యత గా క్రమ శిక్షణ తో మెలగాలని వారు సూచించారు.మార్వాడీ ల యొక్క ఆధిపత్యాన్ని నియంత్రించడం కోసమై మనమంత కలిసి కట్టు గా ఉండి తొర్రూర్ పట్టణ ప్రజల కి మన వంతు మొబైల్ ఫోన్ ల యొక్క సమస్య ల పరిష్కారాన్ని తక్కువ ధర ల లో చేసి వారి యొక్క మెప్పు ను పొంది అలాగే యూనియన్ యొక్క క్రమ శిక్షణ కట్టుబాట్ల కు లో బడి ముందుకు వెళ్లాలని వారు తీర్మానించారు.కమిటీ లో ప్రధాన కార్యదర్శి గా కొండెళ్ల పూర్ణచందర్,రామ్ రెడ్డి,కోశాధికారి గా చింత సందీప్,సహ కోశాధికారి గా లొంక రాజ్ కుమార్ ఎన్నికయ్యారు.కార్యక్రమం లో యూనియన్,సభ్యులు,తదితరులు,పాల్గొన్నారు

## రైతుల నుండి డిక్లరేషన్ ఫామ్ తీసుకోవాలి

**టి.డి.పి నాయకులు బొంతు**



హైదరాబాద్,జూలై 13 అక్షరం న్యూస్)

రైతుభరోసా విధివిధానాలపై రైతుల నుండి డిక్లరేషన్ తీసుకోవాలని తెలుగుదేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు సూచించారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో బొంతు మాట్లాడుతూ వ్యవసాయమే చేయని కొంతమంది వ్యక్తులు, క్షేత్రస్థాయిలో వ్యవసాయ రంగంపై అనుభవం లేని వారు ఇచ్చే సలహాలను తీసుకుంటున్న ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కోటి 50 లక్షల ఎకరాలు భూమిని సాగు చేస్తున్న , 65 లక్షల మంది రైతుల అభిప్రాయాలుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో వ్యవసాయ విస్తర్ణాధికారులైన ఏ.డి,డి.సి.ఓ,ఏ. ఓ,ఏ.ఈ, ఎం.ఆర్.ఓ లు రైతులు, కౌలు రైతులు నుండి స్వచ్ఛందంగా డిక్లరేషన్ ఫామ్ స్వీకరించి, ఆన్ లైన్ లో నమోదు చేసి, మెజారిటీ రైతుల అభిప్రాయాల మేరకు రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభించి ఇప్పటికే నెల రోజులు కావస్తున్న తరుణంలో పంట పెట్టుబడి సహాయం సకాలంలో ఇచ్చి రాష్ట్రంలో ఉన్న 64 లక్షల 75 వేల సన్న, చిన్న కారు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## భాష్యంలో ఘనంగా 'ఫ్రెషర్స్ డే ఉత్సవాలు'



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

నూతనంగా "భాష్యంలో ' చేరినటువంటి విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను స్వాగతిస్తూ భాష్యం స్కూల్ వారు ఘనంగా 'ఎర్ర లలితా గార్డెన్స్'లో ఫ్రెషర్స్ డే సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇ.సి. ఐ.యల్ మరియు డా? ఏ యస్. రావు నగర్ బ్రాంచి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల నృత్యాలతో అలరించారు. నూతన విద్యార్థులు మాట్లాడుతూ " భాష్యం పాఠశాలలోని హౌజ్ సిస్టమ్, స్లాట్ ఆక్టివిటీ, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు ఎకడమిక్ కేర్ చాలా బాగున్నాయి" అని వివరించారు.

ముఖ్య అతిధిగా పాల్గొన్నటువంటి "జెడ్ .ఈ. ఓ మార్కండేయులు" మాట్లాడుతూ భాష్యం పాఠశాలలు విద్యతో పాటుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తాయని అన్నారు, విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు బాగా దోహద పడతాయని అన్నారు. నూతనంగా చేరిన ఉపాధ్యాయుల్ని పుష్పగుచ్ఛాలతో స్వాగతించటం జరిగింది. అదేవిధంగా గత పాఠశాల ఎన్నికల్లో ఎన్నుకోబడిన ఎస్ పీ ఎన్, డీ ఎస్ పీ ఎల్, హౌస్ కేప్టెన్సీలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి తోడ్పడినటువంటి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రిన్సిపల్స్ దివ్యకీర్తి మరియు అమరేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు.



# వేయికోట్ల క్లబ్బులో కల్కి




### ప్రభాస్ కర్ణుడి గెటప్ విడుదల

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నాగ్అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన తాజా బ్లాక్ బస్టర్ 'కల్కి' బాక్సాఫీస్ వద్ద తన జైత్రయాత్రను ఇంకా కొనసాగిస్తోంది. తాజాగా ఈ చిత్రం రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి కర్ణుడి గెటప్‌లో ఉన్న ప్రభాస్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సినిమా కేవలం 17 రోజుల్లోనే రూ.1000 కోట్ల మార్క్ టచ్ చేసినట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. దీంతో తెలుగు ఇండస్ట్రీలో రూ.1000 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన చిత్రాలలో కల్కి మూడవ సినిమాగా నిలిచింది. ఇంతకుముందు ఈ రికార్డు బాహుబలి 2, ఆర్‌ఆర్‌ఆర్ పేరిటా ఉన్నాయి. యూనివర్శల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం.

## 2న విడుదలవుతున్న తిరగబడరసామి..మూవీ



### రాజ్‌తరుణ్ వివాదంతో సర్వత్రా ఉత్కంఠ

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

రాజ్ తరుణ్, దర్శకుడు ఎఎస్ రవికుమార్ చౌదరి కాంబినేషన్ లో వస్తున్న 'తిరగబడరసామి' విడుదల తేదీని అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమా ఆగస్ట్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రాజ్ తరుణ్ సరసన వివాదాస్పద నటి మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రం ప్రచార వీడియోలు ఈమధ్యనే విడుదలయ్యాయి, సామాజిక మాధ్యమాల్లో ట్రెండ్ అవుతున్నాయి కూడా. రాజ్ తరుణ్ ప్రియురాలు అని చెప్పుకుంటున్న లావణ్య కారనంగా ఇప్పుడు వీరిద్దరి మధ్య ఎఫైర్ పోలీస్ స్టేషన్లు, కేసుల దాకా వెళ్లింది. ఈ కేసు ఇప్పుడు దర్యాప్తులో వుంది. లావణ్య తన ఫిర్యాదులో, రాజ్ తరుణ్ కి ఈ 'తిరగబడరా సామి' సినిమాలో నటించిన కథానాయకురాలు మాల్వి మల్హోత్రాకు మధ్య సంబంధం వుంది అని ఆరోపించింది. ఆధారాలు కూడా పోలీసులకి ఇచ్చినట్టుగా తెలిసింది. అయితే ఇదే సమయంలో రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రాలు నటించిన ఈ సినిమాని ఆగస్ట్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చెయ్యడానికి నిర్వాహకులు సన్నద్ధం అయ్యారు. రాజ్ తరుణ్, మాల్వి మల్హోత్రా ఈ ఇద్దరూ ఇప్పుడు వివాదంలో ఉండడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఆ వివాదం ఈ సినిమాకి ప్లస్ అవుతుందా, లేక మైనస్ అవుతుందా అన్న చర్చ నడుస్తోంది. ఈ సినిమాలో ఇంకో కథానాయకురాలి మన్నారా చోప్రా కూడా వుంది.

దర్శకుడు ఏఎస్ రవికుమార్ చౌదరి చాలా సంవత్సరాల తరువాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఇంతకు ముందు అతను 'యజ్ఞం', 'వీరభద్ర', 'ఆటాడిస్తా', 'పిల్లా నువ్వులేని జీవితం' లాంటి సినిమాలు చేశారు. ఇప్పుడు చాలా విరామం తరువాత 'తిరగబడరా సామి' అనే ఈ సినిమాకి దర్శకత్వం వహించి ఆగస్టు 2వ తేదీన వస్తున్నారు.

# అంబానీ ఇంట పెళ్లి సందడి

### స్టెప్పులేసని సినీ, క్రికెట్ తారలు

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ప్రముఖ పారిశ్రామివేత్త ముకేశ్ అంబానీ, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీల చిన్న కుమారుడు అనంత్ అంబానీవివాహం ఘనంగా జరిగింది. కుటుంససభ్యులు, బంధుమిత్రులు, సినీ, రాజకీయ, క్రీడా రంగాలకు చెందిన పలువురు అతిథుల సమక్షంలో వధువు రాధికా మర్చంట్ మెడలో అనంత్ అంబానీ మూడు ముళ్లు వేశారు. ఈ సందర్భంగా అంబానీ దంపతుల ఆనందానికి అవధులు లేవు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, అతిథులతో కలిసి వాళ్లు డ్యాన్స్ చేశారు. సినీ, క్రీడా రంగాలకు చెందిన పలువురు తమ డ్యాన్స్‌తో అలరించారు. డీజే పాటలు, ప్రముఖుల నృత్యాలతో ఈ కల్యాణోత్సవా నికి వేదిక అయిన 'జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ సందడిసందడిగా మారింది. ఆ సందడికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడిలో వైరల్ అవుతున్నాయి. ఈ వేడుకకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్ సెలబ్రిటీలంతా హాజరై సందడి చేశారు. రజినీ కాంత్, అమితాబ్ బచ్చన్, షారుక్ ఖాన్, సల్మాన్ ఖాన్, రామ్ చరణ్, మహేశ్ బాబు, రణ్‌బీర్ కపూర్, సూర్య, ఎమ్ ఎస్ ధోనీ సహా పలువురు స్టార్స్ తమ ఫ్యామిలీతో కలిసి సందడి చేశారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన బరాత్‌లో స్టార్స్ అంతా మాస్ స్టెప్పులతో ఉర్రూతలూగించారు. రజినీకాంత్ నుంచి స్టార్ క్రికెటర్ ఎమ్ఎస్ ధోనీ వరకూ ప్రతి ఒక్కరూ బరాత్‌లో కాలు కదిపి ఆకట్టుకున్నారు. రజినీకాంత్, షారుక్ ఖాన్, అలియా భట్, ప్రియాంక చోప్రా, రణ్‌బీర్ కపూర్, ఎమ్ఎస్ ధోనీ సహా స్టార్సంతా ఉత్సాహంగా కాలు కదిపారు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.





## మమ్ముట్టితో జతకట్టిన నయనతార

### మళయాళ మూవీలో తళుక్కుమననున్న తార





హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

ఈ ఏడాది ప్రారంభంలో 'భమయుగం'తో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ఆకట్టుకున్నారు.ఆ చిత్రంతో మరోసారి తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకున్నారు. ఆ తర్వాత 'టర్బో' చిత్రంతో హంగామా చేశారు. ప్రస్తుతం మరో మూడు మలయాళ చిత్రాలతో బిజీగా ఉన్నారు. తాజాగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని పట్టాలెక్కించారు. మలయాళంలో ఆయన దర్శకత్వం వహిస్తున్న తొలి చిత్రమిది. ముమ్మట్టి నిర్మాణంలో తెరకెక్కుతోంది. ఇటీవల ఈ చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఇందులో నయనతార కథానాయికగా నటిస్తోంది, మమ్ముట్టితో ఆమె నటిస్తున్న మూడో చిత్రమిది. గౌతమ్ మీనన్ ఎంచుకునే కథలు భిన్నంగా ఉంటాయి. ప్రేమకథలు తెరకెక్కించడంతో మాస్టర్ అయిన మీనన్ ఈసారి ఎలాంటి కథ ఎంచుకున్నారన్నది, నయన, మమ్ముట్టి జంట తెరపై ఎలా కనిపిస్తారనేది కూడా ఆసక్తికరంగా ఉంది.అనంత్ అంబానీ, రాధిక మర్చెంట్‌ల వివాహానికి హాజరయ్యారు నయనతార, విఘ్నేశ్ శివన్ దంపతులు. అక్కడ సంప్రదాయ దుస్తుల్లో మెరిశారీ జంట. ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు నయన్. ప్రస్తుతం ఆమె చేసిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. ప్రస్తుతం నయన్ చేతిలో తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో పది చిత్రాలున్నాయి.

## ఛోళీకే పీఛే క్యాహై అంటూ..మాధురి స్టెప్పులు



హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

బాలీవుడ్ బ్లాక్ బస్టర్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 1993లో వచ్చిన ఖల్‌నాయక్ సినిమాలోని పాట ఇది. సంజయ్ దత్, మాధురీ దీక్షిత్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం సూపర్ హిట్ అవ్వడమే కాకుండా అప్పట్లో సంచలనాలు సృష్టించింది. ఈ సినిమాలోని చోలి కే పిచే క్యా హే పాటకు మాధురీ దీక్షిత్, నీనా గుప్తా వేసిన స్టెప్పులు ఇప్పటికీ టాప్ స్థాయిలో ఉన్నాయి. చాలా రోజుల తర్వాత తన ఫేమస్ సాంగ్ 'చోళీ కే పీచే క్యా హై' పాటకు స్టెప్పులేసింది మాధురీ. అనంత్ అంబానీ వెడ్డింగ్ అనంతరం బారాత్ జరుగగా ఈ వేడుకలో చోలి కే పిచే క్యా హే, చోలి కే పిచే అంటూ డ్యాన్స్ చేసింది. మాధురీ వెనక టాలీవుడ్ హీరోయిన్ రాశీ ఖన్నా కూడా మాధురీతో పాటు కాలు కదిపింది. కాగా.. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింటా తెగ వైరల్ అవుతుంది.

## లావుగా ఉంటే ..పెళ్లి చేసుకోకూడదా ?





### నటి రోహిణి ఒకింత ఆగ్రహం

హైదరాబాద్,జూలై13 అక్షరం న్యూస్)

తన గురించి వ్యక్తిగత విమర్శలు చేసిన ఒక సీనియర్ జర్నలిస్ట్‌ను ఉద్దేశించి నటి రోహిణి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏ విషయం గురించైనా మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకోవాలని సూచించారు. ఈమేరకు ఆమె ఇన్‌స్టాలో తాజాగా వీడియో షేర్ చేశారు. బర్త్‌డే బాయ్' ప్రమోషన్స్‌లో భాగంగా రేవ్ పార్టీ థీమ్‌తో ఒక ప్రాంక్ వీడియో చేశా. సోషల్‌మీడియాలో అది బాగా వైరల్‌గా మారింది. ఇది కేవలం ప్రమోషన్ మాత్రమేనని, నిజమైన రేవ్ పార్టీ కాదని చాలామందికి అర్థమైంది. ఆ వీడియోపై ఇటీవల ఒక సీనియర్ జర్నలిస్ట్ ఇచ్చిన ఇంటర్వ్యూ చూశా. ఏదైనా సంఘటన గురించి మాట్లాడేటప్పుడు అది నిజమా? కాదా? అనేది తెలుసుకొని మాట్లాడాలి. అంతేకానీ ఇష్టం వచ్చినట్లు కామెంట్స్ చేయకూడదు. నేను మందు తాగను. సినిమాల్లో భాగంగా కొన్ని సీన్స్‌లో అలా కనిపించినంత మాత్రాన బయట అలా చేస్తామా? వ్యక్తిగతంగాను కామెంట్స్ చేశారు. సర్జరీ కారణంగా నేను లావయ్యానని.. పెళ్లి చేసుకునే ఉద్దేశం తనకు లేదన్నారు. లావుగా ఉంటే పెళ్లి చేసుకోకూడదా? జర్నలిస్టులంటే నిజానిజాలను తెలుసుకొని ప్రజలకు సరైన సమాచారాన్ని అందించేవారు. ఏమీ తెలుసుకోకుండా వచ్చి ఇలా ఇంటర్వ్యూల్లో కూర్చొనేవాళ్లు కాదు. మీరెలా సీనియర్ జర్నలిస్ట్ అయ్యారో అర్థంకావడం లేదు. మీకు ఏమీ వర్క్ లేకపోతే ఇంట్లో విశ్రాంతి తీసుకోండి. ఏమీ తెలుసుకోకుండా ఇలా ఊరికే మాట్లాడకండి. మీరు పెద్దవారు కాబట్టి ఇంత మర్యాదగా మాట్లాడుతున్నా. మీ స్థానంలో వేరే ఎవరైనా ఉండుంటే నా సమాధానం మరోలా ఉండేది' అంటూ ఆమె సీరియస్ అయ్యారు. జబర్దస్త్ కామెడీ షోతో రోహిణి ఫేమ్ సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం సినిమాలు, వెబ్ సిరీస్‌ల్లో యాక్ట్ చేస్తున్నారు. 'సేవ్ ది టైగర్స్' సిరీస్ నటిగా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది.

# దేశమంటే మట్టి, మతం కాదు..







**- గోకినేపల్లి వెంకటేశ్వర రావు, ఎ.ఐ.పి.కె.ఎం.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**ఖమ్మం/ తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** దేశమంటే మట్టి, మతంగా చూపించే పార్టీలు, ప్రజల మధ్య విభజన రాజకీయాలు చేస్తున్నాయని ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.వెంకటేశ్వర రావు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) రాష్ట్ర రాజకీయ తరగతులు జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశ జనాభాలో దాదాపు 35 శాతంగా ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చూపకుండా.. మద్యం, మతం, మాదక ద్రవ్యాల ఉచ్చులో బిగిస్తున్నారని, భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి దేశభక్తుల స్ఫూర్తితో సమాజం గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. తొలుత సంగం జెండా ఆవిష్కరణను పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్ ఆవిష్కరణ చేయగ, అమరవీల సంతాపాన్ని పి.వై.ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. అజయ్ ప్రవేశపెట్టగా సభ్యులు రెండు నిమిషాలు మౌనంతో సంతాపం ప్రకటించారు.

**శాస్త్రీయ విజ్ఞానం జీవన విధానంలో భాగం కావాలి.. ఎం . హన్మేష్**

గ్రహాంతరాల్లో విహరించే విజ్ఞానం పెంపోదు తున్నా మనుషుల మధ్య మూఢచారాలు, ఆశాస్త్రీయ భావాలు అడ్డు గోడలుగా మారాయన్నారు పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎం. హన్మేష్. పి.వై.ఎల్ రాష్ట్ర రాజకీయ తరగతులలో 'శాస్త్రీయ విజ్ఞానం ' అంశంపై ఆయన మాట్లాడారు. పి వై ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వర్ అధ్యక్షత వహించారు. శాస్త్రీయ ఆలోచనలు మనిషి జీవన విధానంలో భాగం కావాలని, అందులో యువత పాత్ర కీలకమైనదని అభిప్రాయం వెలిబుచ్చారు.

సమాజంలో గూడు కట్టుకున్న మూఢచారాలు మనుషుల మధ్య చిచ్చు పెట్టె శక్తులకు అనుకూలంగా మారుతున్నాయని, యువత వీటిపట్ల క్రియాశీలంగా ఉండి చైతన్య పెంపోందించాల్సిన భాధ్యత ఉందన్నారు.

ఏ దేశంలో లేని కుల వ్యవస్థ భారత దేశ ప్రత్యేక లక్షణమన్నారు సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.జి. రాంచందర్. పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం రవికుమార్ అధ్యక్షత వహించగా లికులం – మతంలి' అంశంపై రామచందర్ మాట్లాడారు.

నిచ్చెన మెట్ల లాంటి కుల వ్యవస్థ సమాజానికి పట్టిన చీడ లాంటిది అన్నారు. కులం పేరుతో మతం పేరుతో దేశం నిత్యం అణగారిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. కుల మతాలు లేని సమాజం కోసం యువత పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి సి.వై పుల్లయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మధిర డివిజన్ కార్యదర్శి కంకణాల అర్జున్ రావు, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతాప్, సహాయ కార్యదర్శి ఎన్.వి రాకేష్, కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా అధ్యక్షులు ప్రేమ్ సింగ్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె. భరత్, మందా సురేష్, కురుసా రామకృష్ణ, గణేష్, భూషణవేణి కృష్ణ, అనీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- సమస్యల పరిష్కారం కొరకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేసిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**ఖమ్మం/ తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు కామేపల్లి మండలంలోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిసిసిబి డైరెక్టర్ కామేపల్లి మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ కామేపల్లి మండలం లో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ ఉన్నట్లుగా కోరం కనకయ్య ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి తప్ప గత ఐదు సంవత్సరము ల నుండి ఎలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరగలేదని, వివరించారు. రెగ్యులర్ ఎంఈఓ లేదని, రెగ్యులర్ పశు వైద్యులు లేరని, వారిని వెంటనే నియమించాలని కోరారు. కామేపల్లి లో బీసీ బాలికల వసతి గృహం నిరుపయోగంగా ఉన్నదని,దానిని ఏదైనా ప్రభుత్వ శాఖకు అప్పగించి, ఫర్నిచర్ సామాగ్రిని కాపాడాలని, ప్రస్తుత మార్కెట్ రేటు ప్రకారం సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు పరిహారం అందించాలని, మండల కేంద్రంలో ఒకరే ఆర్ఐ ఉండటం వలన రైతులకు ఇబ్బంది అవుతుందని, మరొక. ఆర్ ఐ ని నియమించాలని, కామేపల్లి లోని శాఖ గ్రంథాలయం కు మరమ్మతులు చేపట్టాలని, మండలంలో ప్రత్యేక ఎక్సైజ్ స్టేషన్ ని ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం లింగాలలో అద్దె భవనంలో ఉంటున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి శాశ్వత భవనాన్నిఏర్పాటు చేయాలని, 2018లో ముచ్చర్ల లో నిర్మించ బడి, నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ గృహాలని అర్హులైన పేదలకు కేటాయించాలని, సరిగా విధులు నిర్వర్తించని ఉద్యాన, మత్స్య, ఐటీడీఏ, రెవిన్యూ తదితర శాఖల ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని,ఖమ్మం నుండి కామేపల్లి మీదుగా ఇల్లందుకు, అదేవిధంగా ఇల్లందు డిపో నుండి కామేపల్లికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, కామేపల్లి పేరుపై ఖమ్మంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని తిరిగి పునరుద్ధరించాలని, తదితర సమస్యలు ఉండటం వలన రైతులు, విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, అదేవిధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు గతంలో చేపట్టిన విధంగా తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన కోరం కనకయ్య చర్యలు చేపట్టాలని మల్లి బాబు యాదవ్ చేసిన విజ్ఞప్తికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్లో

# మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి





**- విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై రాస్తారోకో ..**

**ఖమ్మం/వైరా జూలై 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామం లో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని విద్యార్థి తల్లిదండ్రులు ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భవనంలో మౌలిక వసతులు లేక ఇరుకు గదుల్లోనే ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ డార్మెటరీ డైనింగ్ హాల్ మౌలిక వసతులు లేక అవస్థల కు గురవుతున్నారని తెలిపారు. 300 మంది విద్యార్థులకు సరిపడే భవనాన్ని రెండు స్కూళ్లను కలిపి 800 మంది విద్యార్థులు కు ఒక్కటే భవనం ఎలా సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కు టాయిలెట్స్ బాత్రూమ్స్ ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సరిపడా మెనూ ప్రకారం భోజనం స్నాక్స్ అందజేయాలని కోరారు.

# మైనారిటీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**- ఎమ్మెల్సీ అమీర్ ఆలీ ఖాన్**

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 13 :** మైనార్టీల సంక్షేమ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, సీయాసత్ దినపత్రిక ఎడిటర్, ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్ అన్నారు, శనివారం జిల్లా కేంద్రంలోమైనారిటీ కన్వెన్షన్ సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జమాల్ షరీఫ్ అడ్వకేట్,ప్రెసిడెంట్ ముస్లిం డెవలప్మెంట్ కమిటీ జనగామ ఆధ్వర్యంలో ఆధ్యర్యంలో మౌలనా అబ్దుల్ హాఫీజ్ ప్రెసిడెంట్ ఉలమా కౌన్సిల్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమీర్ ఆలీ ఖాన్ మాట్లాడుతు ముస్లింల అభివృద్ధికి, వారి సంక్షేమాని కృషి చేస్తానని,తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల కోసం సంక్షేమ పథకాలను చేపడుతుందనిఅన్నారు, తన సియాసత్ పత్రిక ద్వార ఎంతో మంది విధ్యార్థులకు అర్థికంగ వెనుకబడిన పిల్లలకు చేయుతనిస్తునట్లు చెప్పారు. కాంగ్రెసు ప్రభుత్వంలోనేఅభివృద్ధిజరుగుతుందన్నారు. ఆమిర్ అలీ ఖాన్ తెలిపారు, జనగామ జిల్లా పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి ముస్లిం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముస్లింలు , మాల , మాదిగ మరియు బంజారాలు కలిసి పని చేయాలని వారి ఐఖ్యతే రాష్ట్ర అభివృద్ధికి, రాజకీయ సుస్థిరథకు కలిసి పని చేయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. తను ఎమ్మెల్సీ అయిన తర్వాత అందరికి అందుబాటులో ఉంటానని బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తన ధ్యేయం అన్నారు. ముస్లిం కన్వెన్షన్ ప్రతినిదులు , ఉల్మస్ , మస్జీద్ ఇమాములు , ముస్లిం పెద్దలు, యూత్ లీడర్స్ , పాల్గున్నారు , మౌలానా షాకీర్ సాబ్ , మౌలానా రెహమాన్ సాబ్ , మౌలానా ఫాసి ఉల్ ఇస్లాం సాబ్ , మౌలానా కాలం సాబ్ , ముస్తఫా , రియాజ్ఉల్లాహ్ , తహసీన్ , జకి , అంకుశ్వలి , అతర , ఆఫ్జాల్ లేటీఫ్ షరీఫ్ , ఎండీ యూసుఫ్ , తదితరులు పాల్గొనగా, తెలంగాణ మైనారిటీ ఉద్యోగుల సర్వీస్ అసోసియెషన (ట్మ్సెశా ) జనగాం జిల్లా శాఖ, ఇతర మైనారిటీ శాఖలు, ముస్లిం ప్రతినిదులు ఆమిర్ అలీ ఖాన్ ఘనంగా సన్మానించారు.



## అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శన





**ఖమ్మం/ వైరా జూలై 13 (అక్షరంన్యూస్):** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ సందర్శించారు.వైరా లో 100 పడకల ఆసుపత్రి శాంక్షన్ కావడం తో దాని నిర్మాణం కోసం అచ్చంపేట లో నూతనంగా నిర్మించిన ఆసుపత్రిని సందర్శించి డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు.దాని నమూనా లాగానే ఇక్కడ ఆసుపత్రి నిర్మించాలనే ఉద్దేశ్యం తోనే బిల్డింగ్ నిర్మాణాన్ని పరిశీలించినట్లు ఆయన తెలిపారు. వైరా లో ఆసుపత్రి నిర్మించడం వల్ల ఖమ్మం వెళ్లే అవసరం ఉండదని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వారిలో డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఉన్నారు.

## హనుమాన్ భక్తులు అంజనాపురం ఆంజనేయస్వామి దేవాలయంకి పాద యాత్ర..



**ఖమ్మం/తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామంలోని రామాలయం నందు గత 21 రోజులుగా హనుమాన్ చాలీసా ను 15 మంది సభ్యులు నూతనకల్ రామాలయం నందు భక్తిశ్రద్ధలతో నేర్చుకొని అనంతరం శనివారం నూతనకల్ రామాలయం నుంచి అంజనపురం ఆంజనేయ స్వామి దేవాలయం వద్దకు పాదయాత్రగా బయలుదేరి హనుమాన్ చాలీసా పాడుతూ జై హనుమాన్ అంటూ పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు హనుమాన్ భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన..



**ఖమ్మం/తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం: ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ ను సందర్శించి, అక్కడ ప్రయాణికుల మౌలిక వసతులను పరిశీలించనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. చుంచుపల్లి, లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మండలాల, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నట్లు ఎంపీ రఘురాం రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లి.. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 4:30 గంటలకు కేటీపీఎస్ అతిథి గృహానికి చేరుకుంటారు. అక్కడ పాల్వంచ రూరల్, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు. పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా చర్చించడంతోపాటు.. స్థానికంగా సమస్యలను తెలుసుకోనున్నారు.

## ప్రజారోగ్యం పట్టించుకునేవారేరీ..?

**- మధ్యాహ్నమే మూతపడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**


**- అందుబాటులో లేని వైద్య సిబ్బంది**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 13(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూసి ఉండడంతో రోగులు వెనుదిరిగిన పరిస్థితి నెలకొంది. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఎవరు అందుబాటులో లేకపోవడంతో మరో మార్గం లేక చికిత్స చేసుకునేందుకు వచ్చిన రోగులు ప్రైవేట్ ఆస్పత్రికి బాట పట్టారు. సీజనల్ వ్యాధులు జ్వరం, జలుబు, దగ్గు వంటి అంటు వ్యాధులతో జనం వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే వైద్యం దొరక అవస్థలు పడుతున్నారు. పేదలకు ఆరోగ్య సమస్యలు వస్తే ముందుగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను ఆశ్రయిస్తారు. ఆసుపత్రి చూస్తే మధ్యాహ్నమే మూసి ఉండటం, సిబ్బంది తాళాలు వేసుకుని ఇండ్లకు వెళ్తున్న పరిస్థితి ములుకనూరు ఆరోగ్య కేంద్రంలో కనిపిస్తుంది. ప్రైవేటు వైద్యం చేయించుకోలేని పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి చిత్తశుద్ధి కనిపించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆరోగ్య కేంద్రం మూసి ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు ను వివరణ కోరగా వైద్య సిబ్బంది ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి, సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని చెప్పారు. లేదంటే వైద్య సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా రెండవ శనివారం కావడంతో మధ్యాహ్నం వరకే ఆసుపత్రి తెరిచి ఉంటుందని వైద్యాధికారి రాజశేఖర్ చెప్పడం కొసమెరుపు.

## కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కిషన్, పార్టీ ఉపాధ్యక్షులు మన్నె గండయ్యలు

**- తెలంగాణ అర్బన్ డెవ్‌లెప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్‌ను కలిసి పెద్దపుల్లి కిషన్, మన్నె గండయ్య**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 13/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవ్‌లెప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన చల్లా నర్సింహ్మారెడ్డిని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపుల్లి కిషన్, మన్నె గండయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు చల్లానర్సింహ్మారెడ్డికి పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్బన్ డెవ్‌లెప్‌మెంట్ చైర్మెన్‌గా చల్లా నర్సింహ్మారెడ్డి నియమితులు కావడం సంతోషంగా ఉందని, అర్బన్ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఆకాంక్షించారు.

## నేడు పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం/తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం:రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం
ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి తొలుత మధ్యాహ్నం 1:30 గంటలకు కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫ%శీ%డ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 3:30 గంటలకు ఖమ్మం రూరల్ మండలం కొండాపురంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి, సాయంత్రం 4:30 గంటలకు ఆరెంపులలో బీటీ రోడ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడులో హెల్త్ సబ్ సెంటర్ భవనాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆ తర్వాత సాయంత్రం 5:30 గంటలకు తనగంపాడు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## సిఎం . మంత్రి .ఎమ్మెల్యే కు పాలాభిషేకం



**ఓదెల/ పెద్దపల్లి జులై 14(అక్షరం న్యూస్) :** ఓదెల మండలంలోని శనగొ%శీ%డ గ్రామం లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆధ్వర్యంలో నాయకులు, రైతులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో జులై 15 నుంచి ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించడం పట్ల రైతులు, మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ టపాసులు పేల్చి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి బోగోని శ్రీనివాస్ గౌడ్ పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు రైతులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ కు డిగ్రీ కళాశాల మంజురు చేయాలని వినతి పత్రం అందచేసిన బీజేపీ శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై 13(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండలానికి డిగ్రీ కళాశాల మంజురు చేయాలని ముస్తాబాద్ బీజేపీ మండల అధ్యక్షులు మెరుగు ఆంజగౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ప్రభుత్వ విప్ ఆధి శ్రీనివాస్ రావడంతో వారిని కలిసి వినతి పత్రం అందచేసారు . గతంలో డిగ్రీ కళాశాల గురించి భారతీయ జనతా పార్టీ మరియు బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో అనేకసార్లు ధర్నాలు చేయడం జరిగింది అని,గత ప్రభుత్వం కక్ష సాధింపుగా బిజెపి నాయకుల పైన అక్రమ కేసులు కూడా పెట్టడం జరిగింది అని ఆది కి తెలిపారు.. అతి త్వరలో మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుపై సానుకూలంగా స్పందించారని తెలిపారు ..ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్నేని శ్రీనివాస్ రావు, కోల కృష్ణగౌడ్,బాద నరేష్,చీకోటి మహేష్, రమేష్ గౌడ్,దీటి సత్తయ్య, ఆకాష్ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో అనాధ వృద్దులకు పండ్లు పంపిణీ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) జూలై 13 :** లయన్స్ క్లబ్ 320ఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరి వెంకట్ రెడ్డి జన్మదినన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రం లోని రాజరాజేశ్వరి అనాధ వృద్ధాశ్రమంలో వృద్ధులకు బిస్కెట్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది, ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సేవా దృక్పథంతో ముందుకు వెళ్తున్న లయన్స్ క్లబ్ అఫ్ రఘునాథపల్లి వారు అనేక సేవలు చేస్తూ సేవ పరమావధిగా లైన్స్ క్లబ్ ముందుకు సాగుతుందన అన్నారు. లయన్ కుందూరి వెంకట్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్ కుమార్, పూర్వ అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,తాటి రవి కుమార్,వాయినాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం /తల్లాడ జూలై 13 (అక్షరంన్యూస్):** ఖమ్మం బ్రాండ్ ఇమేజ్ వుండేలా నగర సమగ్ర అభివృద్ధి జరగాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి ఖమ్మం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర అభివృద్ధి పై కార్పొరేటర్లు, అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరం. అందంగా, పరిశుభ్రంగా, అందరికి ఆమోదయోగ్య%శీ%గా ఉండాలన్నారు. విద్య, వైద్యం, ప్రశాంతత ఉంటుందని అన్ని వర్గాలకు భరోసా కలగాలన్నారు. నగరానికి అండర్ గ్రౌండ్ డ్రయినేజి సాధిస్తానన్నారు. నగరంలో మంచి గాలి, సురక్షిత త్రాగునీరు, మంచి రోడ్లు, మంచి వాతావరణం కల్పించాలన్నారు. ఇండ్లు నిర్మించుకొని, ఇంకనూ ఇంటి నెంబర్లు లేని ఇండ్లకు నిబంధనల మేరకు ఇంటి నెంబర్లు ఇవ్వాలన్నారు. పనులకు అధికారులు వెంటనే స్పందించాలని, వారి పరిధిలోని పనులు వెంటనే పూర్తి చేయాలని ఆయన తెలిపారు. వర్షాకాలం కనుక శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రోడ్లు, వీధులు పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని, డ్రయినేజ్ లు ఎక్కడా బ్లాక్ కాకుండా, నీరు నిల్వకుండా వుండేలా చూడాలన్నారు. త్రాగునీరు కలుషితం కాకుండ చూడాలని, పైప్ లైన్ లీకేజీలు ఉంటే, వెంటనే నియంత్రించాలని, సరఫరా సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. మీడియన్స్ లో, రోడ్ల కిరువైపుల మంచి మొక్కలు నాటాలని, మొక్కలు నాటేటప్పుడు పైన కరంట్ తీగలు, ముందు ముందు ఇబ్బందులు తలెత్తకుండా వుండేలా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. రోడ్ల వెడల్పుపై దృష్టి పెట్టాలన్నారు. రోడ్ల వెడల్పుతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. రోడ్ల వెడల్పుకు ప్రజలను ఒప్పించాలన్నారు. వాహనాలు ఖమ్మం నగరంలోకి రాకుండా, హైదరాబాద్ తరహాలో అమరావతి-దేవరాంపల్లి రింగ్ రోడ్ నిర్మాణం చేపడతామన్నారు. రోడ్లన్నీటికి సర్వీస్ రోడ్ల ఏర్పాట్లు చేస్తామన్నారు. వర్షాకాలం తర్వాత నగరంలో శాశ్వత పనులపై కార్యాచరణ చేయాలన్నారు. అసెంబ్లీ తర్వాత ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటుచేసి, నగర అభివృద్ధికి చేయాల్సిన పనులకు కార్యరూపం తెస్తానన్నారు. ఈ మూడు నెలలు తాత్కాలిక ఏర్పాట్లతో ప్రజలకు త్రాగునీరు, విద్యుత్, శానిటేషన్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నగర అభివృద్ధికి ప్రగతి ప్రణాళిక చేయాలన్నారు. ఆదాయం పెంపుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకోవాలన్నారు. ఆస్తి, వాణిజ్య, నీటి పన్నుల వసూలు వంద శాతం జరగాలన్నారు. టౌన్ ప్లానింగ్ ద్వారా లే అవుట్ అనుమతుల నుండి ఆదాయం పెంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా, అనుమతుల విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై ముందస్తుగా హెచ్చరికలు చేస్తే, సర్దుబాటు చేసుకుంటారని కలెక్టర్ తెలిపారు. చెత్త సేకరణ సమర్థవంతంగా చేయాలన్నారు. ప్రజల సమస్యలపై స్పందించి, మెరుగైన సేవలు అందించాలన్నారు.

ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, శానిటేషన్ ప్రణాళిక చేసినట్లు, వార్డుల వారిగా కార్పొరేటర్లకు అందజేయనున్నట్లు తెలిపారు. ఏబిసి కేంద్రం ద్వారా త్వరలో కుక్కల జనాభా నియంత్రణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జేసిబి, ట్రాక్టర్, పరికరాల మరమ్మత్తులు చేపట్టి, పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామన్నారు.

అంతకుముందు నగరపాలక సంస్థ కు మంత్రి హోదాలో వచ్చిన మంత్రిని మేయర్, కార్పొరేటర్లు సన్మానించారు.

సమీక్షలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, ఎలక్ట్రిసిటీ ఎస్ఇ సురేందర్,
ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష లో



# రహదారి నిర్మాణం కొరకు ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందచేత



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -13(అక్షరం న్యూస్ )
ముస్తాబాద్ మండల కేంద్రము లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శీను పర్యటనలో భాగంగాముస్తాబాద్ మండల కేంద్రం లో జరిగిన కార్యక్రమం విచ్చేసిన నేపథ్యంలో చీకోడ్ గ్రామానికి చెందిన బాధ నరేష్ గున్నాల రమేష్ గౌడ్ లు స్థానికంగా చీకోడు గ్రామం నుండి రేకులకుంట మల్లికార్జున దేవస్థానం వరకు రహదారి నిర్మాణము కొరకు ప్రభుత్వ వినతిపత్రం అందచేసారు దాదాపు 400 సంవత్సరాల క్రితం స్వయంభుగా కొలువై ఉండి ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ మెదక్ హైదరాబాద్ జిల్లాల ప్రజలచే పూజలు అందుకొని భక్తులు కొంగు బంగారమై విరసిల్లుచున్నది అని కాగా అప్పటినుండి భక్తులు వెళ్లడనికి ఈ దారియే ప్రధానంగా ఉండేది అని కొద్ది సంవత్సరాల క్రితం ఆ మార్గంలో సోలార్ ప్లా%శీ%ట్ నిర్మాణం కావడం వల్ల రోడ్డు మార్గం మార్చడం వలన భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారని . కావున తిరిగి రోడ్డు నిర్మాణం గావించి భక్తుల సమస్యను పరిష్కరించాలని వారికీ తెలియచేశామని విప్ సానుకూలంగా స్పందించారని తెలిపారు ఈ కార్యక్రమంలో బాధ నరేష్ గున్నాలా రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# బాధితులకు న్యాయం చేసి సాయిబాబా ఫైనాన్స్‌పై చర్యలు తీసుకోవాలి

**- మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు**



**నాగర్ కర్నూల్ జులై 13 (అక్షరం న్యూస్):** అధిక వడ్డీ ఆశ చూపి మోసం చేసిన వ్యాపారి సాయి బాబా ఫైనాన్స్ పై రెవెన్యూ పోలీస్ యంత్రాంగం సమన్వయంగా పూర్తిస్థాయిలో విచారణ జరిపించి బాధితులకు న్యాయం చేయాలని మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ నేత విహెచ్ హనుమంతరావు డిమాండ్ చేశారు శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి ఫైనాన్స్ మోసాల గూర్చి వివరించారు అనంతరం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వందలాదిమంది నుండి అధిక వడ్డీ చూపుతూ వందల కోట్ల రూపాయలు వసూలు చేశారని ఆ నిధులని ఏ బినామీపై వ్యాపారాలు చేశారో పూర్తిస్థాయిలో విచారణ జరిపించి వాస్తవాలు తెలుసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రాజెక్టులలో భూములు కోల్పోయిన అనేకమంది భూనిర్వాసితులు ప్రభుత్వం ద్వారా అందిన పరిహారం మొత్తాన్ని అతని వద్ద ఉంచి అతడు చేసిన మోసానికి ఏం చేయాలో అర్థం కాలేనీ పరిస్థితుల్లో రైతులు ఉన్నారని అతని బంధువుల ఆస్తులపై కూడా నిఘా ఉంచి దోపిడీ నియంత్రించాలని కోరారు. డ్రగ్స్ మాఫియా కన్నా అధిక వడ్డీ ఆశ చూపి డబ్బులు స్వాహా చేస్తున్న మాఫియా అధికంగా ఉందని ఏ విధంగా డ్రగ్స్ నియంత్రించామో అదేవిధంగా వీరి నుండి బాధితులను కాపాడాలని ఆయన కోరారు కేంద్ర మంత్రి అమిత్ షా కాంగ్రేసు పార్టీ బురద చల్లుతున్నారని ఎమర్జెన్సీ తర్వాత అనేక పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం జరిగిందని తెలిపారు బిజెపి పాలిత రాష్ట్రాలలో అనేకమంది హత్యకు గురవుతున్న ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు ఈ సమావేశంలో నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 13 (అక్షరం న్యూస్):** ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ (ఐ.ఏ.యు.వై.ఏస్.ఎ) స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే అండర్-17 క్రికెట్ టోర్నమెంట్, మండలంలోని ముల్కనూర్ జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో శనివారం ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌లో భీమదేవరపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి మొత్తం పది జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంస్థ అధ్యక్షులు తిరుమల రిషి, ఏస్.ఆర్.టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మొగిలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తిరుమల రిషి మాట్లాడుతూ పిల్లలలో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే విధంగా క్రీడలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.
విద్యార్థుల ప్రతిభను గుర్తించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు. విజేతలకు నగదు బహుమతితో పాటు ట్రోఫీని అందజేయడం జరుగుతుందని టోర్నమెంట్ నిర్వాహకులు హుస్సేన్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ టీం సభ్యులు వంశీ, ఎంపైర్లు స్టాలిన్, శ్రీను, ప్రశాంత్, ముల్కనూర్ సభ్యులు చందర్, అంజి, చంటి, మనోజ్, గిరి చరణ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609